


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను


సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 280 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 16 ఫిబ్రవరి 2026 | వెల : 4/-

## ట్రేడ్ డీల్స్‌లో సాధికారికంగా చర్చించే స్థాయికి భారత్ ఎదిగింది

- ఇప్పుడు కాకుంటే, ఎప్పుడూ కాదు అనే బలవంతపు భావన నుంచి ఈ కేంద్ర బడ్జెట్ రాలేదు
- దేశంలో తయారీరంగం, సేవారంగం, ఎంఎస్ఎంఈ పరిశ్రమలు బలోపేతం అయినందు వల్లే భారత్‌కు ఈ సాధికారత లభించింది
- భారత్ ఇప్పటికే 38 దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల(ఎఫ్‌టీఏ)ను కుదుర్చుకుంది
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- వస్త్ర, లెదర్, రసాయన, హస్తకళలు, రత్నాలు, ఇతర రంగాల్లోని భారతదేశ ఎంఎస్ఎంఈలకు విదేశీ మార్కెట్లను తెరిచేందుకు ఈ ఒప్పందాలు దోహదపడతాయి



## మా డబ్బు, గిఫ్ట్‌లు మాకివ్వండి

- ఇంటింటికి వెళ్లి అడుగుతున్న ఓడిపోయిన అభ్యర్థులు
- ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు బహుమతులు ఇచ్చిన అభ్యర్థులు
- మూడుచింతలపల్లి, మంచిర్యాల, భువనగిరిలో బహుమతులు వెనక్కి అడుగుతున్న అభ్యర్థులు
- ఇంటింటికి తిరిగి వసూలు చేసే ప్రయత్నం

హైదరాబాద్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోయిన కొందరు అభ్యర్థులు తాము పోలింగ్‌కు ముందు పంచిన నగదు, చీరలు, ఇతర బహుమతులు ఇవ్వాలంటూ ఓటర్లను అడగటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేయడానికి డబ్బుతో పాటు ఇతర బహుమతులు పంచుతుంటారు. మేడ్చల్ - మిగతా3లో



## రష్యా చమురు కొనుగోళ్లు.. కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు

- ఇంధన కొనుగోళ్ల విషయంలో రాజకీయ ఒత్తిళ్లు పని చేయవని స్పష్టీకరణ
- ఇంధన కొనుగోళ్ల అంశం జాతీయ ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుందన్న జైశంకర్
- భారత్ తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కట్టుబడి ఉందని వెల్లడి

# పాలకుడిని కాదు.. సేవకుడిని

- మేం పాలకులం కాదు.. సేవకులం.
- పాలకుడిగా నేను ఎప్పుడూ ప్రవర్తించలేదు
- సేవకుడిగా మాత్రమే వ్యవహరిస్తున్నా
- మాకు సేవ చేయడానికే ప్రజలు అవకాశం ఇచ్చారు
- సేవాలాల్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్

రాష్ట్రంలో అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి తండాలో పాఠశాల భవనాలు ఉండాలని అన్నారు. తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంట్ విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని అన్నారు. తాము సంక్షేమంతో పాటు విద్యార్థులకు మంచి విద్య కూడా ఇవ్వాలనుకుంటున్నామని అన్నారు. చదువుకుంటేనే మంచి ఉద్యోగాలు, కీలక పదవులు వస్తాయని అన్నారు. తాము పాలకులం కాదు సేవకులమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమకు సేవ చేయడానికే ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. పాలకుడిగా తాను ఎప్పుడూ ప్రవర్తించలేదని, సేవకుడిగా మాత్రమే వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. - మిగతా3లో




## రైతులకు పూర్తి రక్షణ...

- రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు: అమిత్ షా
- యూఎస్, ఈయూ వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు ఖండించిన అమిత్ షా
- రైతు, పాడి, మత్స్య రంగాలకు పూర్తి రక్షణ కల్పించామని వెల్లడి
- యూపీఏ, ఎన్డీయే వ్యవసాయ బడ్జెట్లను పోల్చిన హోంమంత్రి
- విషయంపై చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్

## ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమే

- అమెరికాతో ట్రేడ్ డీల్: ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు
- ప్రధాని మోదీకి 5 సూటి ప్రశ్నలు సంధించిన రాహుల్
- జీఎం పంటలు, సోయా, పాల రంగాలపై ప్రభావంపై ఆందోళన
- భారత వ్యవసాయంపై అమెరికా పట్టు సాధిస్తుందని హెచ్చరిక



## బంజారాలకు మరింత అండగా నిలబడతాం

సేవాలాల్ జయంతిలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉంది


గిరిజనుల ఆత్మగౌరవానికి న్యాయం చేసిన నాయకుడు కేసీఆర్

గిరిజన బిడ్డలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పెంచిన ఘనత కేసీఆర్‌దే




హైదరాబాద్

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పించారు.తెలంగాణ వార్తలు ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి ఉత్సవాలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. గిరిజనుల ఆత్మగౌరవానికి న్యాయం - మిగతా3లో



## బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా

- ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బీఎన్‌పీ
- నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ భారత విదేశాంగ శాఖ ప్రకటన
- ఫిబ్రవరి 17న ఢాకాలో జరగనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమం
- దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు పురుష ప్రధాని రాక

# బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్

- ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కొత్త టెన్షన్..
- మున్సిపల్ పోరులో హంగ్ వచ్చిన స్థానాలపై పార్టీలు ప్రత్యేక ఫోకస్
- ఈ క్రమంలో ఈ ఎన్నికలు బీఆర్ఎస్‌కు అనుకోని వరంలా మారాయా?
- ఫిరాయింపు ఎమ్మెల్యేల పాలిట విప్ తలనొప్పిగా మారనుందా..?
- మ్యాజిక్ ఫిగర్ కోసం ఎమ్మెల్యేల ఓటు కీలకం కావడంతో.. అసమ్మతి నేతలను ఇరుకున పెట్టేందుకు కారు పార్టీ మాస్టర్ ప్లాన్ సిద్ధం

హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికలు బీఆర్ఎస్‌కు పెద్దగా కలిసి రాలేదు. కార్పొరేషన్లలోనూ ఆ పార్టీ పెద్దగా ప్రభావం చూపలేదు. ఇలాంటి చేదు అనుభవాలు చవిచూస్తున్న బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలు మరో రకంగా అనుకోని అవకాశం ఇవ్వబోతోందనే చర్చ జరుగుతోంది. ఫిరాయింపు ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టేందుకు ఈ ఎన్నికలు బీఆర్ఎస్‌కు అనుకోని విధంగా కలిసొచ్చాయనే ప్రచారం మొదలైంది. మున్సిపల్ - మిగతా3లో



# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు,సామాగ్రి అగ్నికి ఆహుతి





**మహాశివరాత్రి పండగ రోజున విషాదం..**

**మందమర్రి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినం రోజున పట్టణంలో విషాదం చోటుచేసుకుంది.పట్టణంలోని శ్రీపతినగర్ లో నివాసం ఉంటున్న సింగరేణి ఏరియా వర్క్ షాప్ లో విధులు నిర్వహించే ఎలక్ట్రీషియన్ ఉద్యోగి తుమ్మ సదానందం (సాధు)ఇల్లు అగ్నికి ఆహుతయ్యింది. ఆదివారం ఉదయం ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా మంటలు చెలరేగడంతో క్షణాల్లో మంటలు ఇల్లంతా వ్యాపించడంతో ఇంట్లోని విలువైన వస్తువులు కలప సామాగ్రి అగ్నికి ఆహుతైంది. బాధితుడు సదానందం తెలిపిన వివరాల ప్రకారం తాను ఆదివారం ఉదయం విధులకు హాజరయ్యేందుకు వెళ్లగా ఇంట్లో భార్య రమణి,తల్లి బొందమ్మ వేరే రూములో ఇంటి పనిలో నిమగ్నం అయ్యారని ఇంతలోనే రెండు రూములు నుండి మంటలు చెలరేగడంతో బాధితురాలు అరవడంతో చుట్టుపక్కల వాళ్ళు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు.ఒక్కసారిగా ఇంట్లో నుండి దట్టమైన పొగలు వస్తుండటంతో గమనించిన స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకుని వచ్చే సరికి అప్పటికే మంటలు ఇంట్లో వ్యాపించడంతో ఇంట్లో ఉన్న విలువైన సామాగ్రి పూర్తిగా దగ్ధమవడంతో ఇంట్లోని విలువైన వస్తువులు కాలి బూడిదయ్యాయి.ఈ ప్రమాదంలో ఇంట్లోని విలువైన వస్తువులతో పాటు నగదు బంగారం టేకు కర్ర పూర్తిగా కాలిపోయాయని సుమారు 8లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత కుటుంబ సభ్యులు విలపించారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు. విషయం తెలుసుకున్న మందమరి ఎస్సై జి.నరేష్ తన సిబ్బందితో కలసి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన తుమ్మ సదానందం కుటుంబాన్ని పట్టణ పద్మశాలి సంఘం నాయకులు పరామర్శించారు.అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు సోత్కు సుదర్శన్,కాంగ్రెస్ నాయకులు కడలి శ్రీనివాస్ రావు,మల్యాల రమేష్ లు పరామర్శించారు.అగ్ని ప్రమాదం జరిగిన తీరును బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... అగ్ని ప్రమాదం బాధాకరమని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.అగ్ని ప్రమాద ఘటనను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన న్యాయం చేస్తామన్నారు.

# భక్తజన రద్దీతో కిటకిటలాడిన ఏడుపాయల క్షేత్రం. జాతర ఉత్సవాలకు శ్రీకారం





**పట్టు వస్త్రాల సమర్పణతో వైభవంగా మొదలైన ఏడుపాయల మహా జాతర..**

**రామాయంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఏడుపాయల వనదుర్గ భవానీ ఆలయంలో జరిగే ప్రసిద్ధ ఏడుపాయల జాతర ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి.భక్తజన సందోహంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడగా భక్తి శ్రద్ధల మధ్య ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ తరపున మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఏడుపాయల జాతర తెలంగాణ ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.భక్తులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.మూడు రోజుల పాటు కొనసాగే ఈ జాతరకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో దేవదాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది.తాగునీరు,విద్యుత్, వైద్య శిబిరాలు,పారిశుధ్య ఏర్పాట్లు,రవాణా సదుపాయాలు వంటి అన్ని వసతులు కల్పించినట్లు అధికారులు తెలిపారు.జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.సిసి కెమెరాల నిఘాలో ఆలయ పరిసర ప్రాంతాలను పర్యవేక్షిస్తూ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్,ఆలయ కార్యనిర్వహణాధికారి వీరేశం సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.భక్తి, భద్రత,సదుపాయాల సమన్వయంతో ప్రారంభమైన ఏడుపాయల జాతర ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతున్నాయి.మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాలు విజయవంతంగా కొనసాగాలని అధికారులు ఆకాంక్షించారు.

# క్యాతన్ పల్లి చైర్మన్ పీఠం కోసం కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు

**భద్రాచలంలోని బారాస క్యాంపు శిబిరంపై దాడికి యత్నం..**
**అప్రమత్తమై కౌన్సిలర్లను తరలించిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్**


**మందమర్రి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మున్సిపల్ పీఠాలను దక్కించుకు నేందుకు అధికార పార్టీ విశ్వప్రయ త్నాలు చేస్తోంది.ప్రజలు అధికార పార్టీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చిన చోట సైతం ఎలాగైనా పీఠం దక్కించుకునేందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారు.ఇందులో భాగంగా మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి బరాస సిపిఐ కౌన్సిలర్లు ఉన్న క్యాంపుపై దాడి చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిం చారు.భద్రాచలంలోని నందిని హోట ల్లో క్యాంపులో ఉన్న కౌన్సిలర్లను చెదరగొట్టేందుకు పోలీసులు హోటల్ పై దాడి చేశారు.ముందుగానే సమాచారం అందుకొని అప్రమత ్తమైన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ కౌన్సిలర్లను పోలీసులు తనిఖీలు చేయకముందే అక్కడి నుండి వేరే చోటికి తరలించారు. భద్రాచలం నుండి కౌన్సిలర్లను క్యాతనపల్లికి తరలించే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కాకుండా భద్రాచలం, మంగపేట ములుగు ఏటూరు నాగారం,కాటారం, చెన్నూరు గులాబీ పార్టీ శ్రేణులకు సమాచారం అందించి దారి పొడవునా ఉండేలా ప్రణాళికలు రూపొందించుకున్నారు. కౌన్సిలర్లు అందర్నీ చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతన్ పల్లిలో గల తన నివాసానికి తరలించారు. నియోజకవర్గంలోని గులాబీ సైన్యాన్ని పెద్ద ఎత్తున తన ఇంటి వద్ద మొహరించుకున్నారు. సోమవారం జరిగే చైర్మన్ ఎన్నికలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అధికార పార్టీ ప్రజా తీర్పును శిరసావహించడం లేదని,ప్రజలు తమకు పూర్తి మెజారిటీ అందించి నా దొడ్డిదారిన చైర్మన్ పదవిని చేపట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు.



## రైతులకు పూర్తి రక్షణ...


అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటులో నిలబడి రాహుల్ గాంధీ రైతుల ప్రయోజనాలను కాపాడతామని మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా సంపూర్ణ భద్రత కల్పించారని హామీ ఇచ్చారు. గత యూపీఏ ప్రభుత్వంతో పోలుస్తూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన మేలును అమిత్ షా వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో కేవలం రూ. 26,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, ప్రధాని మోదీ నాయకత్వంలో రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు. “70 ఏళ్లుగా కాంగ్రెస్ రుణమాఫీ గురించి మాట్లాడిందే తప్ప చేసిందేమీ లేదు. కానీ మా ప్రభుత్వం, రైతులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు ఏటా రూ. 6,000 నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది“ అని ఆయన అన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల దేశీయ పాడి రంగం దెబ్బతింటుందన్న విమర్శలను కూడా ఆయన తిప్పికొట్టారు. ప్రభుత్వం పాడి ఉత్పత్తి రంగాన్ని బలహీనపరచలేదని, మరింత బలోపేతం చేసిందని స్పష్టం చేశారు. అన్ని ఒప్పందాలలోనూ పాడి రంగానికి పూర్తి రక్షణ కల్పించామని పేర్కొన్నారు. ఈ అంశంపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు కూడా ఈ చర్చకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత నెలలో భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగియడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరడం వంటి పరిణామాల నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## బంగ్లా నూతన ప్రధాని ప్రమాణ స్వీకారానికి భారత్ ప్రతినిధిగా స్పీకర్ ఓం బిర్లా



బంగ్లాదేశ్‌లో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత ప్రభుత్వం తరపున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 17న రాజధాని ఢాకాలో జరగనున్నట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంటరీ ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ కీలక కార్యక్రమంలో స్పీకర్ పాల్గొనడం ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న బలమైన, చిరకాల స్నేహానికి నిదర్శనమని విదేశాంగ శాఖ తెలిపింది. “చరిత్ర, సంస్కృతి, పరస్పర గౌరవంతో ముడిపడి ఉన్న పొరుగు దేశంగా, తారిఖ్ రెహమాన్ నాయకత్వంలో ఏర్పడుతున్న ఎన్నికైన ప్రభుత్వాన్ని భారత్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తోంది. ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్న బంగ్లాదేశ్‌కు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది“ అని ప్రకటనలో పేర్కొంది. ఫిబ్రవరి 12న 300 స్థానాలకు గాను 299 స్థానాలకు పార్లమెంటరీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల ప్రకారం, బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకుంది. మరోవైపు, జమాత్-ఎ-ఇస్లామీ 68 స్థానాలు కైవసం చేసుకుంది. ప్రముఖ బంగ్లాదేశ్ పత్రిక 'ప్రొథోమ్ ఆలో' కథనం ప్రకారం, ఫలితాలు నిలిపివేసిన రెండు నియోజకవర్గాల్లోనూ బీఎన్‌పీ అభ్యర్థులే ఆధిక్యంలో ఉన్నారు. ఫిబ్రవరి 17న జాతీయ సంసద్ భవన్‌లో కొత్తగా ఎన్నికైన సభ్యులతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎ.ఎం.ఎం. నసీరుద్దీన్ ప్రమాణం చేయించనున్నారు. దాదాపు 35 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధానమంత్రి కానున్నారు. అయితే, గత 18 నెలల తాత్కాలిక ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, తీవ్రవాదాన్ని అధిగమించడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్‌గా నిలవనుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## రష్యా చమురు కొనుగోళ్లు.. కేంద్రమంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు



రష్యా నుంచి చమురు కొనుగోలుకు సంబంధించి కేంద్ర మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంధన కొనుగోళ్ల విషయంలో రాజకీయ ఒత్తిళ్లు పని చేయవని ఆయన స్పష్టం చేశారు. అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసిందంటూ అమెరికా ప్రకటించింది. ఈ నేపథ్యంలో జైశంకర్ స్పందించారు. ఇంధన కొనుగోళ్ల అంశం జాతీయ ప్రయోజనాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు. జర్మనీలోని మ్యూనిచ్ భద్రతా సమావేశంలో పాల్గొన్న ఆయన ఓ ప్రశ్నకు బదులిస్తూ, చమురు కొనుగోళ్ల విషయంలో భారత్ చాలా స్వతంత్రంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. భారత్ తన వ్యూహాత్మక ప్రయోజనాలకు కట్టుబడి ఉందని అన్నారు. ఇంధన సమస్యల విషయానికి ప్రస్తుతం మార్కెట్ సంక్లిష్టంగా ఉందని వెల్లడించారు. చమురు కొనుగోళ్లకు సంబంధించి భారత్‌లోని కంపెనీలు యూరోప్‌తో సహా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలను పరిశీలిస్తాయని అన్నారు. ఖర్చులు, నష్టాలు, లభ్యతను చూసి వారి ప్రయోజనాలకు తగినట్లు కొనుగోళ్లు జరుపుతారని వెల్లడించారు.

# జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని లేదా కోఆప్షన్ మాదిగలకు ఇవ్వాలి

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి..

### కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా మున్సిపాలిటీలలో దళితులకు కోఆప్షన్ నెంబర్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ మాట్లాడుతూ. జగిత్యాల మున్సిపాలిటీ ఏర్పడ్డ నుండి ఇప్పటివరకు దళితులకు చైర్మన్ వైస్. చైర్మన్. కోఆప్షన్ నెంబర్లను ఇప్పటివరకు కేటాయించకపోవడం చాలా బాధాకరం,అత్యధిక శాతం జగిత్యాల మున్సిపాలిటీ పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ,దళితులను ఓటు బ్యాంకుగా చూడడమే తప్ప జగిత్యాల మున్సిపాలిటీలో సముచిత స్థానం తగిన గౌరవం లభించలేదు.గత పాలకులు పట్టించుకున్న పాపనా పోలే.. ఎప్పటికైనా జగిత్యాల జిల్లా మంత్రిగా దళిత సామాజిక వర్గం నుండి దళితుల పక్షాన ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్సీ,ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాదిగ సామాజిక వర్గాన్ని ఆత్మగౌరవంతో జీవించే విధంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కమిటీ పక్షాన విజ్ఞప్తి చేశారు.ఇట్టి విషయంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్,మాజీ మంత్రివర్యులు పెద్దలు జీవన్ రెడ్డి కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. తప్పకుండా మాదిగలకు రాజకీయంగా జగిత్యాల మున్సిపాలిటీలో ప్రాతినిత్యం కల్పించే విధంగా చర్యలు చేపడతారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ,రాష్ట్ర



మహిళా నాయకురాలు శనిగారపు కాంతక్క మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లె అనిల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి సంగెపు ముత్తు మాదిగ,ఎమ్మార్పీఎస్ జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపు దివాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో-కన్వీనర్ పొడిటి సునీల్ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ కృషి భావితరాలకు ఆచరణీయం



**బాబుల్ రెడ్డినగర్‌లో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు..**

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** బంజారాల ఆరాధ్య దైవం,అహింసా మూర్తి సన్త్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం అందరికీ ఆదర్శనీయమని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ కొనియాడారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్,బాబుల్ రెడ్డినగర్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.గిరిజన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుకోవడంలో సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి,వారి ఆత్మగౌరవాన్ని పెంచిందని,సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన సంఘాల నాయకులు,బాబుల్ రెడ్డినగర్ కాలనీవాసులు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పద్మశాలిపురంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు







**పాల్గొన్న మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**మహా శివరాత్రి వేడుకల్లో ప్రజలతో కలిసి పాల్గొని ఆ పరమేశ్వరుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్ అన్నారు. పద్మశాలిపురం శ్రీ కేదారేశ్వర దేవాలయం,టీఎస్ కాలనీ శివాలయం,ఆదర్శకాలనీ శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాశిగారి యాదగిరి గట్టయ్య సీతారామయ్యపాల్,ఎర్ర నవీన్ బసప్ప బాస మహేందర్ సీతారాం పాండు మామిడి చెట్టు యాదగిరి భూపతి రెడ్డి,కూరపాటి బాలస్వామి ఆదర్శకాలనీలో పుణ్య కృష్ణయ్య దొంత రాజు ఉడేచర్ల మల్లేష్ ఒగ్గు జనార్ధన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**రామాయంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**

రామాయంపేట మండల వ్యాప్తంగా సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఆదివారం గిరిజన తండాల్లో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.భక్తి పరవశంతో సాంప్రదాయ ఉత్సాహంతో సాగిన ఈ వేడుకలు తండాలన్నింటిలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి.మండల పరిధిలోని దామరచెరువు తండాలో ఉన్న సేవాలాల్ మహారాజ్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి మహారాజ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.పూజల అనంతరం నిర్వహించిన 'బోగ్ బండారు'కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గిరిజన మహిళలు సంప్రదాయ దుస్తుల్లో భక్తి గీతాలు ఆలపిస్తూ, వలయ నృత్యాలతో సందడి చేశారు. యువతులు



యువకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొని సేవాలాల్ మహారాజ్ బోధించిన సత్యం సేవ,ఐక్యత మార్గాలను ఆచరించాలని సంకల్పం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గిరిజన పెద్దలు మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ చూపిన ధర్మబాట గిరిజన సమాజానికి దిశానిర్దేశమని పేర్కొన్నారు.ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.



జయంతి వేడుకల సందర్భంగా అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మండలంలోని పలు తండాల్లోనూ ఇదే తరహాలో పూజా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడటం విశేషం. భక్తి సంస్కృతి సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు రామాయంపేట మండలంలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పునరుద్ఘాటించాయి.

## వైభవంగా మహాశివరాత్రి వేడుకలు..



**జల్ పల్లి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి. అందుకే ఈ రోజున భక్తులు ప్రత్యేక భక్తి శ్రద్ధలతో త్రినేత్రుడుని కొలుస్తారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ శ్రీరామ కాలనీలోని శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఉదయం 4:00 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు.అనంతరం భక్తులకు ఆ మహాదేవుని దర్శన భాగ్యం కలిగించారు.హరి నామ స్మరణతో శంభో శివశంభో శంకర అంటూ భక్తులు పరవశించిపోయారు.ఉపవాస దీక్షలతో సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తులు ఆలయానికి చేరుకొని దీక్షలు విరమించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాయంత్రం 6గంటలకు స్వామివార్ల పల్లకి సేవ నిర్వహించి,రాత్రి 8గంటలకు శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి దివ్య కళ్యాణ మహోత్సవం జరిపించారు.రాత్రి10గంటల నుండి రుద్రాభిషేక కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాగరణ కార్యక్రమం ఏర్పాటు చేసి,సాంస్కృతిక కార్యక్రమాలు హరికథలు భజనలు సంకీర్తనలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ ..

**సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కేఎల్ఆర్**



**జల్ పల్లి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ అని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.సేవాలాల్ 287వ జయంతి ఉత్సవాల్లో భాగంగా జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్, మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి,జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్,కాంగ్రెస్ నాయకులతో కలిసి భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బంజారాల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బంజరాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని అన్నారు.పార్టీలకతీతంగా సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆసీస్ గడ్డపై జూలు విదిల్చిన టీమిండియా.. తొలి టీ20లో ఘన విజయం




2026 ఆస్ట్రేలియా పర్యటనను భారత మహిళల జట్టు ఘన విజయంతో ప్రారంభించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇవాళ (ఫిబ్రవరి 15) జరిగిన తొలి టీ20లో టీమిండియా 21 పరుగుల తేడాతో (డక్‌వర్త్ లూయిస్ వద్ధతిలో) గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు జూలు విదిల్చారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్‌ను 133 పరుగులకే (18 ఓవర్లలో) కుప్పకూల్చారు. పేసర్లు రేణుకా సింగ్ (4-1-14-2), అరుంధతి రెడ్డి (4-0-22-4), క్రాంతి గౌడ్ (3-0-39-0) నిప్పులు చెరిగే బంతులతో ఆసీస్ ప్లేయర్ల భరతం పట్టారు. స్పిన్నర్లు శ్రీ చరణి (3-0-14-2), దీప్తి శర్మ (2-0-19-1) కూడా సత్తా చాటారు. భారత బౌలర్లలో శ్రేయాంక పాటిల్ (2-0-24-0) ఒక్కరే కాస్త ధారాళంగా పరుగులు సమర్పించుకుంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో జార్జియా వేర్హామ్ (30) టాప్ స్కోరర్ కాగా.. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (26), ఎల్లిస్ పెర్రీ (20), జార్జియా వాల్ (18), నికోలా క్యారీ (12) రెండంకెల స్కోర్లు చేశారు. బెత్ మూనీ (5), ఆష్లే గార్డ్‌నర్ (4), అన్నాబెల్ సదర్‌ల్యాండ్ (3), కిమ్ గార్త్ (2), డార్సీ బ్రౌన్ (1) సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. కొత్త కెప్టెన్ సోఫీ మోలినెక్స్ 6 పరుగులతో అజేయంగా నిలిచింది. అనంతరం భారత్ లక్ష్య ఛేదనకు దిగిన సమయంలో వరుణుడు పలు మార్పులు ఆటంకం కలిగించాడు. జట్టు స్కోర్ 50-1 (5.1 ఓవర్లలో) వద్ద ఉండగా.. భారీ వర్షం ప్రారంభమై, ఎంతకీ తగ్గకపోవడంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిన భారత్‌ను విజేతగా ప్రకటించారు. స్వల్ప లక్ష్య ఛేదనలో షఫాలీ వర్మ (11 బంతుల్లో 21; ఫోర్, 2 సిక్సర్లు) సహజ శైలిలో విరుచుకుపడింది. మ్యాచ్ ఆగిపోయే సమయానికి స్మృతి మంధన (16), జెమీమా రోడ్రిగ్స్ (9) క్రీజ్‌లో ఉన్నారు. షఫాలీ వికెట్ మోలినెక్స్‌కు దక్కింది. ఈ సిరీస్‌లో రెండో టీ20 ఫిబ్రవరి 19న కాన్‌బెర్రా వేదికగా జరుగనుంది.

# మహాశివరాత్రి వేడుకల్లో మిత్ర కృష్ణ భక్తి శ్రద్ధలతో పూజలు

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గుడిమల్కాపూర్ డివిజన్ పరిదిలోని హార్మోని హౌజ్ లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరియా విద్యాలయ ఆధ్వర్యంలో నిర్వాహకురాలు మాధవి దిదీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ద్వాదశ జ్యోతిర్లింగాల దివ్య దర్శనం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మిత్ర అసోసియేట్ ఛైర్మెన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రముఖ సంఘ సేవకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) పాల్గొని రిబ్బన్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మహాశివరాత్రి వేడుకల్లో భక్తి శ్రద్ధలతో మిత్ర కృష్ణ



పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...శ్రీమహాకాళేశ్వరుడు, శ్రీవైద్యనాధుడు శ్రీరామేశ్వరుడు శ్రీమల్లికార్జునుడు శ్రీఓంకారేశ్వరుడు శ్రీవిశ్వనాథుడు శ్రీనాగేశ్వరుడు శ్రీఘృష్టిశ్వరుడు శ్రీత్రయం బకేశ్వరుడు శ్రీకేదార్



నాథుడు శ్రీభీమ శంకరుడు శ్రీసోమ నాథుడులకు సంబంధించి ప్రత్యేక జ్యోతిర్లింగాలను ప్రతిష్టించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాముఖ న్యాయవాది విద్యాసాగర్,తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి,సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలతో ఘనంగా ముగిసిన న్యూజెన్ ది డిలైట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు







**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)**తాళ్లగడ్డ ప్రాంతంలో గల రాజలింగయ్య కబ్బడి స్టేడియంలో ఆర్.కే బ్రాండు యొక్క న్యూజెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందింది న్యూజెన్ ది డిలైట్ స్కూల్ వార్షికోత్సవ క్రీడా వేడుకలు రెండు రోజుల పటు పాఠశాల ప్రిన్సిపాల్ స్వేతా కాపూరి పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు.చివరి రోజు వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మెనేజ్మెంట్ అసోసియెషన్ (ట్రస్మా)రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.మధుసూధన్ ప్రత్యేక అతిధులుగా ట్రస్మా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఉమా మహేశ్వరరావు,ట్రస్మా హైదరాబాద్ జిల్లా కార్యదర్శి షేక్ సయీద్ అహ్మద్,ట్రస్మా హైదరాబాద్ జిల్లా కోశాధికారి ఎం.రఘు,ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల గౌరవ అధ్యక్షుడు బి.గాలయ్య,ఆసిఫ్ నగర్ మండల కార్యదర్శి టి.జితేందర్ సింగ్,లు పాల్గొనగా న్యూజెన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత,ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల కోశాధికారి రాం కుమార్ కాపూరి అతిధులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి వేదికపైకి ఆహ్వానించారు.విద్యార్థులు చేసిన పలు నృత్య ప్రదర్శనలు అతిధులను,చూపరులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి.ప్రదర్శనల్లో పాల్గొని విజేతలుగా నిలిచి పాఠశాలకు పేరు తీసు కురావడం అభినందనీయమని కొనియాడారు.

### శ్రీశ్రీ గంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం..



**ఖమ్మం,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)** కల్లూరు మండలం రావికంపాడు గ్రామ శివారులో ఎన్ఎస్పి కాల్వ సమీపాన మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు రుద్రాభిషేకం, పాలాభిషేకం పంచమృతాలతో నిర్వహించారు. శివన్నామముతో మారుమోయిన ఆ ప్రదేశం తదుపరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ప్రారంభించారు.ఈ మహా అన్నదాన కార్య క్రమానికి విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి మహిళలు,పిల్లలు,పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీగంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరిగింది.

## మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే

**జన్మదినం సందర్భంగా 80వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు**

**కామారెడ్డి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేబీసీ రక్తనిధి కేంద్రంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తన జన్మదినం సందర్భంగా 80వ సారి రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ...2007వ సంవత్సరంలో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేసి నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి రక్తాన్ని అందజేయడం కోసం కృషి చేస్తున్నామని,ఇప్పటివరకు 25 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని,తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఐదు వేలకు పైగా యూనిట్లను సేకరించి భారతదేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించిన సంస్థగా గుర్తింపు పొందడం జరిగిందని అన్నారు.మానవ జీవితానికి



సార్ధకత సేవా మార్గమే అని ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు,మనం నిస్వార్ధంగా చేసే సేవయే మనకు ఆభగవత్ అనుగ్రహాన్ని మరింతగా దగ్గరకు చేస్తుందని యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,జమీల్ హైమద్,డాక్టర్ వేద ప్రకాష్,పర్ష వెంకటరమణలు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ రామంతాపూర్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి ఓల్డ్ రామంతాపూర్ లోని శివాలయం సందర్శించారు.ఈ సందర్భంగా శివాలయాలలో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మహాశివరాత్రి పర్వదినం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆధ్యాత్మిక శక్తిని,శాంతిని ప్రసాదించాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సురేందర్, రామాంతపూర్ మల్లికార్జునస్వామి ఆలయ ఛైర్మన్ సాగ శ్రీధర్,ధర్మకర్తలు చిట్టికల కృష్ణా,ముదిగొండ అరుణ్ సాయి,సీమకండ్ల జంగయ్య,శిరీష్ గౌడ్ కాసరేల్ల శేఖర్ రెడ్డి మంగ శోభ,రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్, గరిక సుధాకర్,పూస సతీన్న శామ్యూల్ జలీల్ పాషా బాబురావు సందీప్ భాస్కర్ శ్రవణ్ రాజు, సురేందర్ స్వామి జి.స్వామి బుల్లెట్ అశోక్ మల్లేష్ యాదవ్ నరేష్ రెడ్డి రాంరాజ్ అశోక్ నాగరాజు, సంతూ లడ్డు నర్సింహా వినయ్ గౌడ్, యాదగిరి,సతీష్ గౌడ్ నాగమల్లయ్య,శంకర్ మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన గ్రామ సర్పంచ్..





**మనోరాబాద్,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)**మనోరబాద్ మండలంలోని పోతారం గ్రామంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా గ్రామ సర్పంచ్ పుట్ట వినోద-మహేందర్ ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ని ప్రారంభించడం జరిగింది.గత నెలలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఆదివారం రోజున శివరాత్రి సందర్భంగా మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడశీ జరిగింది.ప్రతి ఇంటికి ప్రతిరోజు ఒక డబ్బా చొప్పున (20లీటర్ల) వాటర్ ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుట్ట వినోద్ మహేందర్ మాట్లాడుతూ...గ్రామంలో ఏసమస్య ఉన్న అందరం కలిసికట్టుగా పనిచేసే గ్రామ అభివృద్ధికి తోడ్పాటు చేస్తామని తెలిపారు.భవిష్యత్తు రోజుల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహచారి,ఉపసర్పంచ్ ఇమ్మాడి దుర్గమ్మ, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులు,మరియు మాజీ సర్పంచ్లు పుట్ట అంజనేయులు,పులి కుమార్ యాదవ్ గ్రామస్తులు మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం జరిగింది.

### వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం..





**బెల్లంపల్లి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. విశ్వశాంతి,లోక కల్యాణార్ధం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కల్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు,స్వర్ణకార సంఘ కార్పెంటర్ సంఘ, మనుమయ సంఘం సభ్యులు పాల్గొన్నారు

### ఇల్యాస్ డిజిటల్ సేవ కేంద్ర వారి ఉచిత పత్రాల ధ్రువీకరణ శిబిరాన్ని ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ పఠాన్ బస్తీలోని ఆషూర్ఖానాలో ఇల్యాస్ డిజిటల్ సేవ కేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పౌరసత్వ పత్రాల ధ్రువీకరణ శిబిరాన్ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆదివారం ప్రారంభించారు పేద,మధ్యతరగతుల కుటుంబాలకు శిబరం ద్వారా వారు చేస్తున్న సేవలకు యజమానులు ఇల్యాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాంద్ర శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్ గౌడ్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఇంతియాజ్ బేగం,ఫిరోజ్,బస్తీవాసులు పాల్గొన్నారు.

### వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం..



**నిజాంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరాజరాజేశ్వర దేవస్థానంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని ఆలయ పురోహితులు శివకుమార్ తెలిపారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం రోజున గ్రామస్తుల సహకారంతో స్వామివారి శివపార్వతుల కళ్యాణాన్ని ఘనంగా చేపడతామన్నారు.కళ్యాణ అనంతరం సాయంకాల సమయంలో రథోత్సవం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# 17న"ఛలో సమాచార భవన్"కార్యక్రమం జయప్రదం చేదాం..భారీగా తరలిరండి

**ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రిడిటేషన్లు ఇవ్వాలి..**

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ,పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్ మెంట్,తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల17వ తేదీన"ఛలో సమాచార భవన్"కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఓ ప్రకటన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ నెల 17వ తేదీ మంగళవారం ఉదయం 11గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్)ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వాహకులు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆపద్దతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి,నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు.రాష్ట్ర ప్రభుత్వం 44వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు,వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా. అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్,ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని,కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు.దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ



భారమవుతుందని అన్నారు.దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీమల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**పాల్గొన్న మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కైలాసగిరి గుట్ట శ్రీమల్లికార్జున స్వామి వారిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్,గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ పరమశివుని దర్శనానంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించే ఆ పరమశివుని కరుణాకటాక్షం నియోజకవర్గం ప్రజలపై ఉండాలని స్వామివారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.దాదాపుగా హిందూ సమాజం పూర్తిస్థాయిలో ఈమహాశివరాత్రి పర్వదినాన





ఉపవాస దీక్షపుని స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తిని చాటుకుంటారని,శివమాల ధరించి శివనామస్మరణతో కాలినడకన శ్రీశైలం శ్రీమల్లికార్జున స్వామి ఆలయ సన్నిధిలో స్వాములు ముడుపులు చెల్లిస్తారని,శివపార్వతుల చల్లని చూపుతో రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కుమార్, బుచ్చిరెడ్డి, స్థానిక నాయకులు సుధాకర్ గుప్తా, వంజరి ప్రవీణ్ కరిపే గుమ్మడి జంపాల్ రెడ్డి,నవీన్ గౌడ్,హరినాథ్ రెడ్డి శేఖర్ గౌడ్,యాకుబ్,పూస రమేష్,గోపాల్ రెడ్డి చారి రామక్రిష్ణ,కిషోర్,శివ,సామ్ సన్,దండెం నరేందర్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు





**ఉప్పల్,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)**హబ్సిగూడ వెలుగుట్టలో లంబాడీల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, హబ్సిగూడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్లు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. మానవజాతి శాంతి మార్గంలో నడవాలని బోధించిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని కొనియాడారు.నేటి తరానికి ఆయన బోధనలు స్ఫూర్తిదాయకమని వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.నిర్వాహకులు కాంగ్రెస్ నేతలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.

### మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్

**ఉప్పల్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ డివిజన్ కేఎల్. రెడ్డినగర్,హెచ్ సిఎల్ కాలనీలోని శ్రీఅభయాంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం నిర్వహించిన శివలింగ అభిషేక మహోత్సవంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా భక్తులకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.





కార్యక్రమంలో శ్రీఅభయాంజనేయస్వామి దేవస్థాన అధ్యక్షులు వుండం శ్రీనివాస్,ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ నిర్వాహక కార్యదర్శి వై.అర్చన కేఎల్. రెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు పి.మహేందర్ రెడ్డి,జి.మాణిక్ రెడ్డి,కాలనీ వాసులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు




**ఉప్పల్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కుని రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రామంతపూర్లోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించి దైవానుగ్రహం కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహాశివరాత్రి వంటి పవిత్రమైన పర్వదినం ప్రతి కుటుంబానికి శాంతి సౌఖ్యం ఐశ్వర్యాలను తీసుకురావాలని రామంతపూర్ డివిజన్ ప్రజలు అందరూ ఆరోగ్యంగా సుఖసంతోషాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పరమేశ్వరుని ప్రార్థించినట్లు తెలిపారు.సమాజంలో ఐక్యత, సాన్నిహిత్యం మరింత పెరగాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్,సురేష్ ముదిరాజ్ ధర్మారెడ్డి,నాగరాజు యాదవ్,తదితర ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### నందిగామ బ్రిడ్జి కల్వర్టులోకి దూసుకెళ్లిన ఈకో వాహనం..

**నెలలోనే ఐదు ప్రమాదాలు పట్టించుకోని ఆర్అండ్ బి అధికారులు..**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు..**



**నిజాంపేట,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులోగల బ్రిడ్జి వద్ద ప్రమాదం చోటుచేసుకుంది.సిద్దిపేట నుంచి మెదక్ వెళ్తున్న ఎకో వాహనం బ్రిడ్జ్లోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హానీ జరగలేదు. అయితే తాత్కాలిక బ్రిడ్జి వద్ద నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.కాగా నెలరోజులలో ఐదు ప్రమాదాలు జరిగాయి.ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత ఆరు నెలల క్రితం బ్రిడ్జి మరమ్మతుల కొరకు మంత్రి దామోదర్ రాజనర్సింహ మెదక్ ఎంపీ రఘునందన్ రావు, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,హనుమంతరావు,లు అలాగే సెంట్రల్ ట్రీ బృందం సభ్యులు పర్యటించిన ఫలితాలు లేకుండా పోయింది.మెదక్ రామాయంపేట నుండి సిద్దిపేటకు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తూ ఉంటాయి. ఇటీవల765 డీజి రోడ్డు అధికారులు రోడ్డు పనులు పూర్తి కావడం రోడ్డు బాగా ఉండటంతో వాహనాలు స్పీడ్ గా వెళ్లడం జరుగుతుంది.నందిగామ వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి కృంగిపోవడం వల్ల వాహనాలు స్పీడ్ గా రావడం వల్ల వాహనాలు అదుపుతప్పి తాత్కాలిక బ్రిడ్జిలోకి దూసుకెల్లడం జరుగుతుంది.ఇకనైనాప్రభుత్వ అధికారులు స్పందించి కృంగిపోయి ఉన్నటువంటి బ్రిడ్జి స్థానంలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రయాణికులు కోరుతున్నారు.

### ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం..




**నిజాంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మల్లన్న మేడలమ్మ,ల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం యాదవ కుల సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జునస్వామి మేడలమ్మ,ల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు.ఆస్వామివారి కృపతో గ్రామ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.అనంతరం ఆలయం వద్ద అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. సాయంకాల సమయంలో ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపడుతామని ఈ కార్యక్రమంలో భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ కుల సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గంలో హబ్సిగూడ డివిజన్ లో వెలుగుట్ట సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జయంతి ఉత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.హబ్సిగూడ డివిజన్ లోని వెలుగుట్ట లో ఆదివారం ఉదయం వెలుగుగుట్ట సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు జరిగాయి, ఈ ఉత్సవాలకు పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీసేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అహింస, మానవత్వం సమానత్వానికి సేవాలాల్ మార్గదర్శనం చేశారని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆమహానీయుడు చూపిన శాంతి మార్గాన్ని,ఆయన బోధించిన జీవన విలువలను మనసారా స్మరించుకుందామని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్ కంది శ్రావణ్ రెడ్డి బాబురావు రాజన్న దేవిరెడ్డి,హబ్సిగూడ సేవాలాల్ కమిటీ,గణేష్ నాయక్ కిషన్ నాయక్ రాజునాయక్ ధర్మేందర్ నాయక్,వాసునాయక్ నరేందర్ నాయక్,చందో నాయక్,లింగనాయక్ మల్లునాయక్ రా-జునాయక్,సురేష్ నాయక్ దినేష్ నాయక్ సుమన్ నాయక్,గోవర్ధన్ నాయక్ బాలు నాయక్,మరియు సేవాలాల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్యలో బీడీ కంపెనీ

**మామూలుగా తీసుకుంటున్న సంబంధిత అధికారులు**

**అనారోగ్యాలకు గురవుతున్న కంపెనీ చుట్టుపక్కల నివాసులు..**

**అధికారులతో తమ గోడు వెళ్ళబుచుకున్న చర్యలు మాత్రం శూన్యం అంటున్న స్థానికులు..**







**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి కూతవేటు దూరంలో ఓ బీడీ కంపెనీ వెలసినది.ప్రభుత్వా నిబంధనల ప్రకారం గ్రామ చివరలో ఇండస్ట్రీస్ లను నియమించి స్థానిక ప్రజలకు ఎలాంటి హానికరం జరగకుండా ఉన్నప్పుడే ఆ ప్రాంతాన్ని సంబంధిత అధికారులు పర్యవేక్షించి దానికి సంబంధించిన అనుమతులు ఇవ్వవలసి ఉంటుంది.కానీ ఇక్కడ సాక్షాత్తు ప్రజలు నివసించేటటువంటి ఇండ్ల మధ్యలో ఒక ఇల్లు అద్దెకు తీసుకొని ఆ ఇంట్లో బీడీ కంపెనీ నిర్వహించడం వలన టేకేదారులు తెచ్చిన బీడీ ఆకంపెనీలో బట్టి పెట్టి కాల్చడంతో చుట్టు ప్రక్కల స్థానికులు కొంతమంది అనారోగ్యానికి గురవుతున్నారని సంబంధిత అధికారులకు తమ గోడు వెల్లబుచ్చుకున్న పారేనీళ్ళలో పాలు పోసినట్లే అనిపిస్తుందని, ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడానికి కారణం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కొంతమంది సమాచారం ఇవ్వగా మా ప్రతినిధి అక్కడికి వెళ్లి బీడీ కంపెనీ మేనేజర్ తో విచారించగా గుజరాత్ కు చెందిన ఆమేనేజర్ నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తూ తమకు ఏమీ తెలియదని కంపెనీలో వచ్చేటటువంటి బీడీని పంపించే బాధ్యత మాత్రమే తాను తీసుకుంటున్నానని అటవీశాఖ పోలీస్,ఫైర్ డిపార్ట్మెంట్ల నుండి అనుమతి తీసుకుని కంపెనీ నడిపిస్తున్నామని తెలిపారు.స్థానిక అధికారులు అనుమతి ఇచ్చినటువంటి పత్రాల వివరణ కోరగా అది మాదగ్గర ఉండవు హెడ్ ఆఫీస్ లో మాత్రమే ఉంటాయని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. వారి ఆఫీసుకు సంబంధించిన వివరాలు తెలుసుకోవడానికి సంబంధిత అధికారి చరవాణి నెంబర్ అడగగా అది నా దగ్గర లేదు అని తెలిపారు.

**పంచాయతీ సెక్రెటరీ వివరణ..**

ఈ విషయమై స్థానిక గ్రామపంచాయతీ అధికారిని వివరణ కోరగా బీడీ కంపెనీ ఇండ్ల మధ్యలో నిర్వహించరాదని మేము ఎలాంటి ధ్రువపత్రాలు ఇవ్వలేదు అని తెలిపారు.

**ఫైర్ స్టేషన్ అధికారి వివరణ..**

ఈ విషయమై జన్నారం ఫైర్ స్టేషన్ అధికారి వివరణ కోరగా మేము జన్నారంలో ఎవరికి కూడా అలాంటి అనుమతి ఇవ్వలేదని అక్కడ బీడీ కంపెనీ నడుస్తున్న విషయం మా దృష్టికి రాలేదని తెలిపారు.

**జన్నారం అటవీశాఖ అధికారి వివరణ..**

ఈ విషయమై జన్నారం డివిజనల్ అటవీశాఖ అధికారిని సంప్రదించగా మేము మాత్రం ఇప్పటివరకు ఎవరికీ అలాంటి అనుమతులు ఇవ్వలేదని దానిపై విచారణ చేపడతామని తెలిపారు.

**జన్నారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వివరణ..**

ఈ విషయమై జన్నారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనూషను వివరణ కోరడానికి చరవాణి ద్వారా సంప్రదించగా ఫోన్ రిసీవ్ చేయ లేదు (అందుబాటులోకి రాలేదు) చుట్టుపక్కల స్థానికుల వివరాల ప్రకారం ఆ కంపెనీ ఇక్కడి అధికారులు అనుమతి లేకపోయినా స్థానికంగా కొంతమంది అండదండలతో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని అందులో బీడీ కంపెనీ నిర్వహిస్తూ చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగిస్తున్నట్లు వారు తెలిపారు. స్థానికులు కొంతమంది సంబంధిత అధికారులకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్న ఫలితం లేదని వారు తెలిపారు. సాక్షాత్తు ప్రభుత్వ ఆసుపత్రికి కూతవేటు దూరంలోనే ఏర్పాటు చేసిన ఈ బీడీ కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా ఉందని,చుట్టుపక్కల స్థానికులకు ఇబ్బందికరంగా మారిందని సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకొని వెంటనే ఇక్కడి నుండి బీడీ కంపెనీ తొలగించాలని వారు కోరారు. జన్నారంలో స్థానికంగా ఇలాంటి బీడీ కంపెనీలు రెండు మూడు చోట్ల అక్రమంగా నడుస్తున్నట్లు ఆరోపణాలు వినిపిస్తున్నాయి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వీటిపై తగు చర్యలు తీసుకొని స్థానికులకు న్యాయం చేయగలరని వారు కోరుతున్నారు.

# భీమారం తండాలో ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు



**చెన్నూర్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** భీమారం తండాలో 287వ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భీమారం తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జెండాని ఆవిష్కరించారు.కుల దేవతలకు భోగ్ బండార్ సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.తండా పెద్దలు, యువకులు మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని, ఆయన బోధించిన సమానత్వం,ఐక్యత,ధర్మాచరణ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని వక్తలు పేర్కొన్నారు.సమాజ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమం శాంతి ప్రార్థనతో ముగిసింది.ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ప్రెసిడెంట్ తేజవత్ బిక్య నాయక్,వైస్ ప్రెసిడెంట్ మూడ్ బాల్య నాయక్,మందిరం పూజారి భూక్య బింటునాయక్ మరియు సేవాలాల్ సేన యూత్ పాల్గొన్నారు.

## శివనామస్మరణతో కిటకిటలాడిన ఆలయాలు..



**నిజాంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంజనేయ శివపంచాయతీన ఆలయంలో గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణశాస్త్రి ఆధ్వర్యంలో లింగాభిషేక కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మాస శివరాత్రి పర్వదినమున ఆలయంలో అభిషేకం,ఆంజనేయ స్వామికి చందనాభిషేకం కార్యక్రమాలు నిర్వహించామని ఈ శివరాత్రి రోజున ఉదయాన్నే భక్తులు శివనామస్మరణతో ఆలయాలను దర్శించుకుని ఉపవాస జాగరణ చేపడతారన్నారు. సాయంకాల సమయంలో ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు శివాలయంలో ఆపరమశివుడిని దర్శించుకుని పండ్లపలహారాలు స్వామివారికి నైవేద్యంగా ప్రసాదించి ఉపవాస దీక్షను విరమించుకుంటారు.ఆ బోలాశంకరుని కృపతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని ఆ పరమేశ్వరుని కోరుకుంటూ గ్రామ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో శివయ్యకు జెన్నా సుధాకర్ పూజలు..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి 15(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ పరిధి బాపునగర్ లో గల ఆధ్యాత్మిక క్షేత్రంమైన శివాలయంలో మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయ పూజారి చేతులమీది నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలల్లో బిజెపి కార్వాన్ నియోజకవర్గం ఎలక్షన్ ఎఫైర్స్ కమిటీ మెంబర్ జెన్నా సుధాకర్ పాల్గొని భక్తి శ్రద్ధలతో శివయ్యకు పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా జెన్నా సుధాకర్ మాట్లాడుతూ...తెలుగు ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపి,ఈ పర్వదినాన శివారాధనతో మహాశివుని అనుగ్రహం కలిగి అందరికీ మంచి జరగాలని కోరుకున్నానని తెలిపారు. శివార్చన జాగరణలతో మహాశివరాత్రిని భక్తిశ్రద్ధలతో జరుపుకుందాం అని పిలుపునిచ్చారు. పరమశివుని అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తు వేడుకున్నారు.ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు. ఆలయం పరిసర ప్రాంతాలు శివనామ స్మరణతో మార్మోగింది.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్లో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు దేవర వంశీ మహారాజ్ సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూజలు,హారతి ఇచ్చారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...సేవాలాల్ మహారాజ్ జీవిత సందేశాలు సమాజానికి మార్గదర్శకమని,ఆయన బోధనలు ఆదివాసీ గిరిజన సమాజ అభ్యున్నతికి, సమానత్వానికి తోడ్పడతాయని దేవర వంశీ పేర్కొన్నారు.

## శంకర్ తండాలో ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు..

**ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**



**శివ్వంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గిరిజన సోదరులు మాట్లాడుతూ... సమాజంలో అందరూ సమానమేనని ఆలోచన మనందరిలో ఉండాలని, సమానత్వం కోసం సమాజ మార్పు అవసరమేనని బంజర నాయకులు అన్నారు.సద్గురు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల సందర్బంగా భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండాలో బంజారా సోదురులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా ఉసిరికపల్లి సర్పంచ్ మర్రి సుజాత కృష్ణారెడ్డి, బిమ్లతాండ సర్పంచ్ కెతావత్ లక్ష్మీదుర్గనాయక్ కృష్ణారావు శ్రీనివాస్ గౌడ్, నరేష్ హాజరయ్యారు.గిరిజన సోదరులతో కలిసి సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత ఆలయాల ముందు జరిపిన బోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు.ఈసందర్బంగా బంజారా నాయకులు మాట్లాడుతూ...సద్గురు సేవాలాల్ చూపిన సన్మార్గంలో మనమంతా నడవాలని సూచించారు.సేవాలాల్ జయంతిలో పాల్గొన్న భక్తులకు శంకర్ తండా ఆలయ కమిటీ సభ్యులు తండా పెద్దలు యువకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా భేటీ



**రామగుండం,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ తరపున ఘన విజయం సాధించిన 50 మంది కార్పొరేటర్లతో ఆదివారం రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ హైదరాబాదులో గల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, గెలుపొందిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసంతో,ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన ఈ విజయం కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని సీఎం పేర్కొన్నారు. అలాగే,రాబోయే రోజుల్లో రామగుండం కార్పొరేషన్ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత,తాగునీటి సమస్యలు రోడ్లు డ్రైనేజీ, విద్యుత్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కార్పొరేటర్లకు సీఎం సూచించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని,వేగంగా పరిష్కరించే విధంగా పని చేయాలని కోరారు. ఈ భేటీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... రామగుండం ప్రజలు కాంగ్రెస్ పార్టీపై అపారమైన నమ్మకం ఉంచి విజయాన్ని అందించిన ప్రాంత ప్రజలందరికీ ధన్యవాదాలు చెబుతూ,ఇది పార్టీకి మాత్రమే కాదు,ప్రజాసేవకు కూడా గొప్ప అవకాశం అని తెలిపారు. సీఎం మార్గదర్శకత్వంలో రామగుండం నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గెలుపొందిన కార్పొరేటర్లు,ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. ఇది రామగుండం నగర అభివృద్ధికి కొత్త దిశను చూపించే కీలక ఘట్టంగా నిలిచింది.

# వెలుగుట్ట శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**కన్నుల పండుగగా జరిగిన శివపార్వతుల కళ్యాణం..**
**భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు..**
**ఈవో పెద్దిగారి శ్రీకాంత్**





**ఉప్పల్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మహాశివరాత్రి సందర్భంగా ఉప్పల్ లోని వెలుగు గుట్ట శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయంలో ఉదయం 4 గం.నుండి మహన్యసపూర్వక రుద్రాభిషేకములు, శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. స్వామి వారు మహాకాళేశ్వరస్వామి అలంకారములో భక్తులకు దర్శనం ఇచ్చారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ వెలుగుగుట్ట ఆలయంలో లైట్స్ పెయింటింగ్,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో పెద్దిగారు శ్రీకాంత్ తెలిపారు. దేవాలయానికి వెళ్ళే రహదారులలో ప్రతేక బోర్డులు ఏర్పాటు గిరిప్రదక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలకు సహకరించిన పోలీసు, మున్సిపల్ కమిషనర్ ఐడిఏ కమీషనర్ అధికారులకు ఈవో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వెలుగుట్ట ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఆలయం శివనామ స్మరణతో మార్మోగింది.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు







**వేడుకలలో పాల్గొన్న లీలాగ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్..**

**నిజాంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం గిరిజన ఆరాధ్య దైవమైనటువంటి శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు సందర్భంగా మండలంలోని ఆరు గ్రామాల తాండ వాసులు మండల కేంద్రానికి చేరుకొని బంజారుల నృత్య ప్రదర్శన మధ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లీలాగ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ హాజరై సేవాలాల్ మహారాజ్ కి జైజై భవాని అంటూ నినాదాలతో ర్యాలీగా బయలుదేరి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయమని ఆమహానీయుని జయంతి వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక గురువు హిందూ ధర్మం గొప్పతనం తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. నిజాంపేట మండల గ్రామ ప్రజలందరికీ సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ చెరువు,షౌకత్ పల్లి,కాసింపూర్ గ్రామాల సర్పంచులు రామచందర్ నాయక్, సుశీల బాబు నాయక్ బాబునాయక్ గిరిజన లంబాడి సోదరులు రాజునాయక్ సూర్యనాయక్ నరేష్ నాయక్ దేవేందర్ నాయక్,భాస్కర్ నాయక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యతిన్ ట్రస్టు సేవలను మరింతగా విస్తరిస్తాం

**ట్రస్టు చైర్మన్ మెగావత్ రవి నాయక్**
**లింగోజీగూడతండాలో వాలీబాల్ కిట్లు అందజేత..**



**శివంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** సామాజిక సేవ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా యతిన్ ట్రస్టు సేవలను భవిష్యత్ లో మరింతగా విస్తరిస్తామని యతిన్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మెగావత్ రవినాయక్,మెగావత్ శాంతినాయక్,లు అన్నారు. యతిన్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం శివం మండలంలోని లింగోజీగూడ తండాలో యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా యతిన్ ట్రస్టు ద్వారా పేద విద్యార్థుల చదువులకు సహాయ, సహకారాలను అందించడం,గ్రామాలలో ఉచితంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం,పూర్తిగా నిరుపేదలకు అన్నిరకాల సహాయాలను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. యువకులు చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలను ప్రోత్సహించడం కోసం గ్రామాలలో యువతకు క్రీడా సామాగ్రిని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగోజీగూడ సర్పంచ్ బాసంపల్లి అమృత-అశోక్ గౌడ్,ఉపసర్పంచ్ మాలోత్ గన్యనాయక్,అరవింద్ గౌడ్,మాలోత్ రమేష్ నాయక్,అరుణ్ నాయక్,దుర్గ్యనాయక్, యూత్ సభ్యులు,తాండ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు..




**శివంపేట,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలలో భాగంగా శివంపేట మండలంలోని అన్ని గ్రామాలలోని బంజారా సోదరులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. శివంపేట మండల కేంద్రం నుంచి తిమ్మాపూర్ సేవాలాల్ ఆలయం వద్దకు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి గా నర్సాపూర్ స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా సేవాలాల్ 287జయంతి ఉత్సవం జరుపుకోవడం అందులో నేను పాల్గొనడం చాలా ఆనందదాయకంగా ఉందని సేవాలాల్ చూపిన దారిలో మీరందరూ నడవడం,అందరూ ఐక్యమత్యంగా ఉండడం ఎంతో సంతోషక కరమైన విషయమని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మనసూర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్,వివిధ గ్రామాలకు చెందిన గ్రామ సర్పంచ్లు,బంజారా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేపే మున్సిపల్ కీలక ఎన్నిక..

**సబ్ కలెక్టర్ మనోజ్ స్పష్టం..**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్,వైస్ చైర్మన్ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల16న ఎన్నికలు నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్, ప్రత్యేక అధికారి మనోజ్ ఆదివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం ఉదయం11 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు,ఎక్స్ అఫీషియో సభ్యులు మాత్రమే ఈ ఎన్నికల్లో పాల్గొని ఓటు వేయాలని ఆయన పేర్కొన్నారు. ముందుగా చైర్‌పర్సన్ ఎన్నిక, అనంతరం వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో జరుగుతాయని,సభ్యులు తమకు నచ్చిన అభ్యర్థికి మద్దతుగా చేయి పైకిఎత్తి ఓటు వేయాల్సి ఉంటుందని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా,చైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విప్ జారీ చేసినట్లు సమాచారం. దీంతో బెల్లంపల్లి మున్సిపల్ రాజకీయాల్లో ఉత్కంఠ నెలకొంది.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్లో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు దేవర వంశీ మహారాజ్ సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూజలు,హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్ జీవిత సందేశాలు సమాజానికి మార్గదర్శకమని,ఆయన బోధనలు ఆదివాసీ,గిరిజన సమాజ అభ్యున్నతికి, సమానత్వానికి తోడ్పడతాయని దేవర వంశీ పేర్కొన్నారు.

## నాచారం డివిజన్ పరిధిలోని పలు ఆలయాల వద్ద భక్తులకు పండ్లు పంపిణి చేసిన పోతగాని గోపాల్ గౌడ్



**ఉప్పల్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని మహంకాళి సహిత మహాకాళేశ్వరస్వామి దేవస్థానం వద్ద మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భక్తులకు పండ్ల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులకు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ హాజరై పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆ ఈశ్వరుడు ప్రతిఒక్కరిపై కరుణ కటాక్షాలు కురిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాచారం డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మల్కా ప్రకాష్,రాగిరి మోహన్ రెడ్డి,చంద్రమౌళి,రాజిరెడ్డి,పాదం వెంకటేష్,యోగేశ్వర్ రెడ్డి గంధమల్ల గోపి,రమేష్,సురేందర్,ఆనంద్ కుమార్,బాలకృష్ణ,నవీన్ చింటు మంజులవాణి పార్వతి,దీపిక,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని ఏడుపాయల అభివృద్ధి

భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు చేయాలి..
అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి..
అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన..
మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ శివాణి దంపతులు







**కొల్చారం,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏడుపాయల అభివృద్ధి కోట్లది రూపాయలు మంజూరు చేయించి జాతరకు వచ్చే భక్తులకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయలకు చేరుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ శివాణి దంపతులకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.ఎమ్మెల్యే రోహిత్ రావ్ శివాణి దంపతులు వన దుర్గామాతకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే రోహిత్ రావ్ శివాణి దంపతులకు శాలువాకప్పి తీర్థప్రసాదాలు అందజేశారు.ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏడుపాయలను అభివృద్ధి చేసేందుకు గాను సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేశారని అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జరుగుతున్న జాతరకు ఆయా ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నందున భక్తులకు అవసరమైన వసతులు కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు.జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు సేవలు అందించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్, ఆలయ ఈఓ వీరేశం,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి పల్లి ఆంజనేయులు గౌడ్,జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి,జిల్లా నాయకులు ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంతప్ప,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయాక్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్,ఆలయ సిబ్బంది,ఆలయ పూజారులు,పాపన్నపేట కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# శివనామముతో మారుబోగిన శ్రీశ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం







**ఖమ్మం,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీకాశ్మీర మహాదేవక్షేత్రం (అప్పయ్యస్వామి)దేవస్థానం నందు ఆలయ కమిటీ మేనేజర్ ఎస్ విడి ప్రసాద్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 3:00నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రుద్రాభిషేకం పాలాభిషేకం పంచమృతాలతో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ కమిషనర్, పొంగులేటి మహేందర్ రెడ్డి దంపతులు,శ్రీనివాస్ రెడ్డి (బుగ్గలరెడ్డి)దంపతులు,పెద్దబోయిన సాయి దంపతులు,జాబిశెట్టి శీనువాసరావు దంపతులు, జాబ్ శెట్టి ఆస్పటల్ డాక్టర్ గౌతమ్ దంపతులు జాబిశెట్టి శ్రీనివాసరావు దంపతులు,పెద్ద బోయిన చలపతిరావు(వెంకీ)దంపతులు పాల్గొన్నారు. తదుపరి భక్తుల సహాయార్థం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆలయ ప్రధాన అర్చకులు,సురేష్ శర్మ,బృందం పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించటం జరిగింది.

# పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి



మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని మచిలేశ్వర వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)**
ఆపరమేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ నార్సింగి డివిజన్ పరిధిలోని మంచిరేవులలో వెలసిన శ్రీమంచిలేశ్వర వీరభద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి భక్తిశ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు.అనంతరం ప్రత్యేక పూజలు చేసి,నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహాశివరాత్రి మన సంస్కృతిలో ఎంతో పవిత్రమైన రోజుగా అభివర్ణించారు. భక్తులందరూ భక్తిభావంతో జరుపుకునే ఈ పండుగ రోజున పురాతనమైన మంచిలేశ్వర వీరభద్రస్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఆలయ అభివృద్ధికి భక్తుల సౌకర్యాల కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన 8,18వార్డుల పుర కౌన్సిలర్లు..



**ఖమ్మం,పిబ్రవరి15(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో పుల్లయ్య బంజర్ రోడ్ లోని శ్రీశివాలయం(కాశ్మీర మహాదేవ క్షేత్రం)లో ఆదివారం కల్లూరుపుర 8వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ లక్కినేని రఘు,18వ వార్డు కౌన్సిలర్ న్యూప్రతాప్ ల్యాబ్ అధినేత పెదకంటి రామకృష్ణ,మేజర్ గ్రామపంచాయతీ మాజీ మహిళా అధ్యక్షురాలు లక్కినేని నీరజరఘు,లు కుటుంబ సామెతగా పుల్లయ్య బంజర గ్రామంలో ఉన్నటువంటి శ్రీ శివాలయం కాశ్మీరా మహాదేవ క్షేత్రంను దర్శించుకుని వారు ప్రత్యేక పూజల్లో నిమగ్నమైనారు.అనంతరం వారు భక్తి శ్రద్ధలతో సాగిన ఈ వేడుకలు అంబరాన్ని అంటిన్నట్టుగా వైభవోపేతంగా జరిగాయి. మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వివిధ మండలాలు గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి శివపార్వతులను దర్శించుకుని వారి ఆశీస్సులు పొందారు.అందులో భాగంగా ఆలయ అర్చకులు నడుమ సాంప్రదాయ పూజలు, అభిషేకాలు ప్రత్యేక ఆరాధనలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశాయి.ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్కినేని నీరజరఘు దంపతులు,పెడకంటి రామకృష్ణ కుటుంబ సభ్యులు, కొటికలపూడి కళ్యాణ్ కిషోర్ కుటుంబ సభ్యులు, మోర్తాల పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

వైభవంగా మహాశివరాత్రి వేడుకలు..
శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు..
శివలింగాలకు క్షీరాభిషేకాలు,జలాభిషేకాలు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం నుంచి భక్తులు మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేకంగా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అందులో భాగంగా అభిషేకం,రుద్ర హోమం,రాత్రి 12గంటలకు లింగోద్భవం,రెండు గంటలకు స్వామివారి కల్యాణం,జాగరణ కార్యక్రమాలను నిర్వహించారు.

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన గ్రామస్తులు..



**కొల్చారం,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి రాంపూర్ గ్రామస్తులు సర్పంచ్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈనెల18 నుంచి 22 వరకు గ్రామంలో పెద్దమ్మతల్లి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జంగిటి పోచయ్య శ్రీశైలం రాముమోహన్ రవి ముదిరాజ్, కొట్టాల మధు కాశీం ఏసు ప్రశాంత్ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పబ్బ మహేష్ గుప్త జన్మదిన సందర్భంగా పండ్లు పంపిణీ..



**శివంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** అభినవ దానకర్ణుడు నియోజకవర్గంలో అవసరం ఉన్న ప్రతి నాయకుడికి ఆర్థిక సాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన శివంపేట్ తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా జన్మదిన సందర్భంగా శివంపేట మండల ఉసిరికాపల్లి గ్రామసర్పంచ్ మర్రి సుజాత కృష్ణారెడ్డి,శంకర్ తండా సేవాలాల్ ఆలయం వద్ద పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణారావు,శ్రీనివాస్ గౌడ్ వేణు జనార్ధన్ రెడ్డి,గోపాల్ నిరుడి కృష్ణ,నరసింహారెడ్డి,ధర్మేందర్ రెడ్డి శ్యామ్,జయంత్,ప్రశాంత్,రమేష్,హిరసింగ్, నరేష్,తుకరం,గంగ శంకర్ తండాయువకులు,తండా పెద్దలు,బిమ్లతండ గ్రామపంచాయతీ పరిధిలోని యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట్ నోబుల్ టైక్వాండో అకాడమీ కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి14(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ గండిపేట్ లో నోబుల్ టైక్వాండో అకాడమీ కలర్ బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌ను విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థుల టైక్వాండో ప్రయాణంలో ముఖ్యమైన మైలురాయిగా నిలిచాయి.మాస్టర్ డాక్టర్ సురేందర్ పోలే ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన 4వ డాన్ బ్లాక్ బెల్ట్,జాతీయ రిఫరీ,హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హోల్డర్,మార్షల్ ఆర్ట్స్‌లో డాక్టరేట్ హోల్డర్ మొత్తం 110 ఉత్సాహవంతమైన విద్యార్థులు ఈ టెస్ట్‌లో పాల్గొన్నారు. పూమ్సే (ఫారమ్స్),కికింగ్ టెక్నిక్స్,సెల్ఫ్-డిఫెన్స్,బ్రిక్ బ్రేకింగ్,టైక్వాండోలోని ఇతర ముఖ్య అంశాలలో కఠిన పరీక్షల ద్వారా తమ నైపుణ్యాలు క్రమశిక్షణ అంకితభావాన్ని ప్రదర్శించారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి గ్రాండ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ (6వ డాన్ బ్లాక్ బెల్ట్,తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ,గ్లోబల్ మెంబర్,టీటీఏ అధికారిక కుక్కివాన్ టెక్నికల్ కమిటీ సభ్యుడు ఛీఫ్ గెస్టా హాజరై గౌరవప్రదమైన ఉనికిని అందించారు.లేడీ కోచ్ అశ్మిత పోలే (2వ డాన్ బ్లాక్ బెల్ట్) కూడా ఎవాల్యుయేషన్ ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నారు.ఈ యువ మార్షల్ ఆర్టిస్టుల విజయవంతమైన పదోన్నతి నోబుల్ టైక్వాండో అకాడమీ అచంచలమైన నిబద్ధతకు ప్రకాశవంతమైన సాక్ష్యంగా నిలుస్తుంది.అకాడమీ ప్రతిభను పోషించడం గౌరవం సహనం స్వీయ-క్రమశిక్షణ వంటి విలువలను నింపడం,హైదరాబాద్‌లో టైక్వాండోలో శ్రేష్ఠతను ప్రోత్సహించడంలో అధికారికంగా కట్టుబడి ఉంది.అకాడమీలో విజయవంతమైన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు.

# మంచిరేవుల పురాతన దేవాలయంలో రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పూజలు







**రాజేంద్రనగర్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** ఆ పరమేశ్వరుని కరుణ,కటాక్షాలు అందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ర ఎడ్డి అన్నారు. ఆదివారం నర్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల పురాతన దేవాలయం,డివిజన్ పరిధిలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు దేవాలయాలలో స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆ పరమశివుడి ఆశీస్సులతో సకల శుభాలు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు సుఖశాంతులు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం







**మందమర్రి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**శివరాత్రి రోజును పురస్కరించుకుని పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్ లో గల శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి,శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీగోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆదివారం మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాలజ్ఞాన ప్రబోధకర్త పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు భీమోజు కుషకుమార్ చారి ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు.అంతకు ముందు ఎదురుకోలు కార్యక్రమంలో భాగంగా పల్లకీ సేవ నిర్వహించారు. అమ్మవారి తరపున చిట్లోజు వీరాచారి-విజయ, స్వామివారి సేవలో నాంపల్లి రవీంద్రచారి-ధనలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహా ప్రసాద వినియోగ (అన్నదానం)కార్యక్రమాన్ని నిర్వహించారు.రాత్రి భజన కార్యక్రమం లింగోద్భవ కాలములో మహాశివునికి రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు ఆకునూరి లక్ష్మీనారాయణ,రేవెళ్ళి రాజయ్య,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కస్తూరి నరసింహచారి కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి బ్రహ్మచారి స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వేణు సభ్యులు వి.బ్రహ్మచారి నాగరాజు రాజు సాయి యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు సంతోషాలతో ఉండాలి

**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**



**కొల్చారం,ఫిబ్రవరి15(సూర్య రేఖ)** ఏడుపాయల వనదుర్గ మాత ఆశీస్సులతో ప్రజలు రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు.ఆదివారం జాతరకు వెళ్లి భక్తుల తాగునీరు కోసం బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు తుంకలపల్లి సంతోష్ రావు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సంతోష్ రావు మండలంలో అన్ని గ్రామాల్లో యువతకు ఆదర్శంగా ఉంటూ పలు సేవా కార్యక్రమం చేయడం ఎంతో శుభ పరిణామమని పేర్కొన్నారు.ఏడుపాయలకు వచ్చి వేల మంది భక్తులకు తాగునీరు అందించడం ఎంతో గొప్ప కార్యక్రమాలు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్త, తుంకులపల్లి సంతోష్ రావు, వేమా రెడ్డి, కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు యాబన్న గారి రవితేజరెడ్డి, నరేందర్ రెడ్డి,తుక్కాపూర్ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు ఇంద్రసేనారెడ్డి కాశీనాథ్ సీనియర్ నాయకుడు ముత్యం ప్రవీణ్ కుమార్ బైకరి శ్రీకాంత్, సురేష్ గౌడ్,జంగిడి పోచయ్య అప్పాజీపల్లి ధనరాజ్, శ్రీశైలంతో పాటు కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత సేవాలాల్ మహారాజ్ బాటలో నడవాలి..

**సేవాలాల్ మహారాజ్ కృషి చిరస్మరణీయం.**

**సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం సేవాలాల్ మహా రాజ్ 287వ జయంతి సందర్భంగా బాబుల్ రెడ్డినగర్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై డివిజన్ బీజేపీ నాయకులతో కలిసి సేవాలాల్ సేవలను గుర్తుచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...హిందూధర్మం గొప్పతనం తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని వ్యాఖ్యానించారు. అహింస,మానవత్వం,సమానత్వానికి సేవాలాల్ మార్గదర్శనం చేశారని తోకల శ్రీనివాస్ రెడ్డి కొనియాడార. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అని వివరించారు.సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో సిద్ధాంతాలను అమలు చేయాలని,వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.యువత సేవలాల్ బాటలో నడవాలని, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా భక్తి మార్గాల వైపు నడవాలని సూచించారు.ఆ మహానీయుడు చూపిన శాంతి మార్గాన్ని,ఆయన బోధించిన జీవన విలువలను మనసారా స్మరించుకుందామని తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.సేవాలాల్ చూపిన మార్గం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు అధ్యక్షుడు పాండు యాదవ్,గోపాల్ నాయక్, యాదవ్,సంతుగౌడ్,చెన్నై విజయ్,సోమల నాయక్,బాబు,లక్ష్మణ్ నాయక్ గోపాల్,పతావత్ హీరా లాల్,వేముల నాయక్ కురుమూర్తి బొమ్మరాజు నరసింహ,సిహెచ్ వెంకటరమణ,మధుసూదన్ రెడ్డి బబ్లు ఎన్ను శంకర్ రెడ్డి,అమర్,రామారావు శేఖర్ బస్తీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా భక్తుల ప్రత్యేక పూజలు..




**శివంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గల శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.శివరాత్రి సందర్భంగా ఉపవాసం ఉన్న భక్తులు ఆలయానికి వచ్చి ఆలయంలో గల శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివంపేట మండల కేంద్రంలో గల శివాలయానికి గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలను చెల్లించుకున్నారు.

## శ్రీ బ్రహ్మ సూత్ర శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ అత్తాపూర్ గ్రామంలోని శ్రీబ్రహ్మసూత్ర శివాలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఉదయం గణపతిహోమం రుద్రాభిషేకం లింగోద్భవ,మహాన్యాస అభిషేకం కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. అలాగే సోమవారం సాయంత్రం అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## వేలాల జాతరలో విషాదం.. గుండె పోటుతో వ్యక్తి మృతి



**మంచిర్యాల,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలోని గుట్టపై కొలువైన మల్లికార్జునస్వామి సన్నిధిలో జరిగే మహాశివరాత్రి జాతరలో విషాదం చోటుచేసుకుంది.గోదావరి నదిలో పుణ్యస్నానమాచరించి గట్టు మల్లన్న స్వామి వారిని దర్శించుకునేందుకు నస్పూర్ కు చెందిన బింగి రాజేందర్ (45)కుటుంబ సమేతంగా గట్టు మల్లన్నను దర్శించుకోవడానికి గుట్టపైకి కాలినడకన వెళ్తుండగా ఒక్కసారిగా గుండె నొప్పితో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు.దైవ దర్శనానికి వచ్చి కానరాని లోకాలకు వెళ్లిపోయారని కుటుంబ సభ్యులు విలపించిన తీరు పలువురిని కలచి వేసింది.

# మహాప్రస్థానంలో మహా రుద్రాభిషేకం




శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ

**మంచిర్యాల,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి తీరంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాప్రస్థానంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,మహా రుద్రాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా గోదావరి పుణ్య స్నానాలకి వచ్చే భక్తుల కోసం అల్పాహారం,ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. పరమ శివుని అనుగ్రహంతో ప్రజలందరికీ ఆరోగ్యం, ఆయుష్షు ఐశ్వర్యం శాంతి కలగాలని ఆకాంక్షించారు. పవిత్రమైన మహాశివరాత్రి ప్రజల జీవితంలో ఆనందం ఆధ్యాత్మిక శాంతి విజయాలను నింపాలని ఆ పరమ శివున్ని ప్రార్థించారు.

## మహా శివరాత్రి సందర్భంగా బీరప్పగడ్డ వార్డులో భక్తులకు పండ్ల పంపిణీ





ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)

**ఉప్పల్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** బీరప్పగడ్డ వార్డ్ బ్యాంక్ కాలనీలోని శివాలయం దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, యువనాయకుడు అయిన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)భక్తులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించబడింది.మహాశివరాత్రి సందర్భంగా అనేక మంది భక్తులు ఉపవాసం ఉండటం వల్ల వారికి ఉపవాస విరమణకు ఉపయోగపడే విధంగా పండ్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు పండ్ల బాక్సులను అందజేసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ...మహాశివరాత్రి పర్వదినం భక్తి,శాంతి,సామరస్యానికి ప్రతీక అని తెలిపారు.సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో శివుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.కాలనీ ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని కోరుకున్నారు.కార్యక్రమం భక్తి శ్రద్ధలతో స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించబడింది.

# ఎలాంటి హామీ లేకుండా రైతులకు కేంద్రం బంపర్ ఆఫర్..రూ.3 లక్షల రుణం

కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం





**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి15(సూర్యరేఖ)** రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశ పెట్టిందని అందులో ప్రధానంగా పీఎం కిసాన్ సమ్మాన్ నిధి,పంట బీమా జీవిత బీమా, ఎరువుల సబ్సిడీలు,మరియు వ్యవసాయ యంత్రీకరణపై రాయితీలు ఉన్నాయి భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలలో రైతులకు ఎక్కువ ప్రయోజనం కలిగించే మరో ముఖ్యమైన పథకం కిసాన్ క్రెడిట్ కార్డ్ అన్నారు.ఈ పథకం ద్వారా రైతులు సాగు పెట్టుబడుల కోసం తక్కువ వడ్డీ రేటుతో రూ.3లక్షల వరకు రుణం పొందవచ్చునాని,ఈ పథకానికి ఎవరు అర్హులు,కిసాన్ క్రెడిట్ కార్డ్ విశిష్టత అనే విషయాలు వివరించారు. అర్హతలు.18 నుండి75 ఏళ్ల మధ్య వయస్సు ఉండి,సొంతంగా వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు ఈ కార్డుకు అర్హులేనాని,భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా ఈ రుణం పొందవచ్చునన్నారు.ఇది కేవలం సాగు రైతులే కాకుండా,పశు పోషణ చేసేవారు,మత్స్యకారులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు కూడా ఈ పథకం కింద ప్రయోజనం పొందవ చ్చునాని సూచించారు. రైతులకు తమ అత్యవసర సాగు అవసరాలకు ఇది ఒక గొప్ప ఆర్థిక వెసులుబాటు అన్నారు.

**దరఖాస్తుకు కావాల్సిన పత్రాలు..**

ఈ కార్డు కోసం దరఖాస్తు చేసే సమయంలో ఆధార్ కార్డ్,పట్టాదారు పాస్ బుక్,బ్యాంకు ఖాతా వివరాలు మరియు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుందని,ఈ పత్రాలతో మీ సమీపంలోని ఏ బ్యాంకుకైనా వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చునాని అన్నారు.బ్యాంకులు మీ భూమి వివరాలను పరిశీలించి,మీకున్న అర్హతను బట్టి రుణ పరిమితిని ఖరారు చేస్తాయన్నారు.రైతులు నేరుగా బ్యాంకుకు వెళ్లి దరఖాస్తు చేయవచ్చు లేదా కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని,కొన్ని బ్యాంకులు తమ స్వంత వెబ్సైట్ల ద్వారా కూడా ఈ సేవలను అందిస్తున్నాయన్నారు.ఒకసారి కార్డు మంజూరైన తర్వాత,అవసరమైనప్పుడు బ్యాంకు నుండి నగదు తీసుకునే వెసులుబాటు ఉంటుందని,ఇది రైతులకు కొండంత అండ అన్నారు.ఈ పథకం కింద రైతులు ఎటువంటి ఆస్తులను తాకట్టు పెట్టకుండానే రూ.3 లక్షల వరకు రుణం పొందవచ్చునాని,సాధారణంగా బ్యాంకులు ఈ రుణంపై 7శాతం వడ్డీ వసూలు చేస్తాయని,అయితే సకాలంలో అప్పు తీర్చే రైతులకు కేంద్రం 3శాతం వడ్డీ రాయితీని అందిస్తుంది కాబట్టి రైతులు కేవలం 4శాతం వడ్డీ చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇది ఏడాదిలోపు రుణం తిరిగి చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందన్నారు.పంట పెట్టుబడి కోసం ఇబ్బంది పడే చిన్న,సన్నకారు రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ ఒక వరం వంటిదని,తక్కువ వడ్డీకే రుణం లభించడం వల్ల సాగు ఖర్చు తగ్గి లాభాలు పెరిగే అవకాశం ఉందన్నారు.అర్హత కలిగిన రైతులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చు దేవర శ్రీనివాస్ సూచించారు.గ్రామంలోని రైతు సేవా కేంద్రాల్లో కూడా దీనిపై మరింత సమాచారం పొందవచ్చునాని వివరించారు.

## ఘనంగా కొల్చారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు..



**కొల్చారం,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** అన్యాయాన్ని ఎదిరించాలి సమాజంలో సమానత్వం రావాలనేది సేవాలాల్ మహారాజ్ ఆశయమని అందుకు అనుగుణంగా అందరం పనిచేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి అన్నారు. కొల్చారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆదివారం వస్త్రం తండా సర్పంచ్ మాలావత్ వినోద్ నాయక్ అధ్యక్షతన ఆదివారం సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లిగౌరీ శంకర్ గుప్తా,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి,కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు,సర్పంచులు మోత్కు నిర్మల మల్లేశం,విజయ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంద్రసేనారెడ్డి,ముత్యం ప్రవీణ్ కుమార్,వేమారెడ్డి, కాశీనాథ్,ధనరాజ్,సీతారాం తండా సర్పంచ్ కమ్లి మోహన్ సింగ్,ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జననేతకు జన్మదిన శుభాకాంక్షలు..

చెన్నాపూర్ గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులు...



**శివంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** శివంపేట మండల కేంద్రంలోని తాజా మాజీ జెడ్పిటిసి,జనహృదయనేత,ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా జన్మదిన వేడుకలలో భాగంగా చెన్నాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ ఆకుల కొమరయ్య,ఉపసర్పంచ్ గుమ్మల శ్రీలత-శ్రీనివాస్ ముదిరాజ్ వార్డు సభ్యులు బోయిని సతీష్ కుమార్ యాదవ్,ఆకుల యాదగిరి,సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఏనుగు రవీందర్ రెడ్డి,ఆకు భూమయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ గుమ్మల శ్రీలత-శ్రీనివాస్ మాట్లాడుతూ...జనహృదయనేత,ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ అన్న జన్మదిన వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని,ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరిన్ని జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు..

## జగిత్యాల పట్టణంలో బోరే విశ్వనాథ్ అనే వ్యక్తి దారుణ హత్య..




**జగిత్యాల జిల్లా,ఫిబ్రవరి15 (సూర్యరేఖ)** జగిత్యాల పట్టణంలో వ్యక్తి దారుణ హత్య కలకలం రేపింది.అక్రమ సంబంధం వివాదమే ఈ హత్యకు కారణమని ప్రాథమిక సమాచారం,వివరాల్లోకి వెళితే...జగిత్యాల పట్టణంలోని బైపాస్ వద్ద గల కరీంనగర్ డైరీ ఎదుట విశ్వనాథ్ అనే వ్యక్తిని బహిరంగంగా కర్రలతో దాడి చేసి హత్య చేసిన ఘటన ఇవ్వాలా ఆదివారం సంచలనం సృష్టించింది. జగిత్యాల రూరల్ మండలానికి చెందిన ఓమహిళతో విశ్వనాథ్ కు కొంతకాలంగా సహజీవనం చేస్తున్నట్లు సమాచారం..ఆ మహిళకు12సంవత్సరాల క్రితమే వివాహం జరగగా ఇద్దరు పిల్లలు ఉన్నారు.అయితే ఆ మహిళ ఆమె భర్త దాడికి పాల్పడి హత్య చేసినట్లు భావిస్తున్నారు.మహాశివరాత్రి సందర్భంగా గుడికి వెళుతున్న సమయంలో సాయిబాబా బైపాస్ వద్ద ఆటోలో వచ్చి కర్రతో దాడి చేసి విశ్వనాధుని హత్య చేసినట్లు స్థానికులు చెబుతున్నారు.ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.మహాశివరాత్రి సందర్భంగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శివుడికి అభిషేకం 32వ శ్రీ శివసహస్రనామ యజ్ఞం శ్రీశ్రీ శివానంద స్వాముల వారి చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.అలాగే దేవాలయం అమావాస్య అన్న ప్రసాదం వితరణ ధాతలు సహకారంతో దేవాలయానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు ఏర్పాటు చేశారు.అలాగే వివిధ రకాల పండ్లు ఫలహారాలు ఉపవాసం ఆచరించే భక్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయం ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు అర్థం లక్ష్మయ్యగుప్తా,వీర బొమ్మ సురేష్ గుప్తా,ఎదిరే సత్యనారాయణ గుప్తా,పానుగంటి శేఖర్ గుప్తా సరాబు అనంతరం గుప్తా,ఓరుగంటి భద్రయ్య గుప్తా,యువజన సంఘం అధ్యక్షులు గుడిపల్లి శేఖర్ గుప్తా,రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు వనమాల సురేష్ గుప్తా, సంపత్ బాలరాజ్ పాండు ఆంజనేయులు రఘు చారి గుడిపల్లి రవికుమార్ గుప్తా,వలకొండ విజయకుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి15(సూర్యరేఖ)**ఆ పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఉమ్మడి మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ వివరించారు. సేవ సత్యం సమానత్వం సామాజిక న్యాయం అనే విలువలను బోధిస్తూ బంజారా సమాజాన్ని ఐక్యత వైపు నడిపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ అని వివరించారు.ఆదివారం సంతోష్ సేవాలాల్ జయంతి,శివరాత్రి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.అందులో భాగంగా వారి కుటుంబంతో కలిసి డివిజన్ లోని వివిధ బస్తీ శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.అదేవిధంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ. సర్వలోక రక్షకుడైన పరమేశ్వరుని అనుగ్రహంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు అష్ట ఐశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వివరించారు.మహా శివరాత్రి పర్వదినం మనలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించి ధర్మమార్గంలో నడిచే శక్తిని ప్రసాదించాలన్నారు. పరమశివుని ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందంగా జీవించాలని అని అన్నారు. ప్రత్యేకంగా రైతన్నలకు మంచి పంటలు,మంచి గిట్టుబాటు ధరలు లభించాలని భగవాన్ శ్రీ





శివుడిని ప్రార్థిస్తున్నానని వివరించారు. అదేవిదంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులందరికీ మరింత ఐక్యత,ప్రజల సేవలో మరింత బలం చేకూరాలని ఆకాంక్షిస్తున్నానని వెంకటేష్ అన్నారు.

**బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్..**

బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు,ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ అని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు శ్రీసంత సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక మార్గదర్శి,ధర్మబోధకుడు సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి,మహిళల గౌరవానికి,సంప్రదాయాల పరిరక్షణకు వారు చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ,హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు.ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ,హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శివాలయం నిర్వాహకులు ఉమ్మడి దేవాలయ అధ్యక్షులు సంట్రింగ్ శంకర్ మల్లేష్ శేఖర్,బాయ్ కాడి అంజి,ఆర్ కుమార్,శాంతిష్,బాల్ రాజ్ యాదవ్ కూర్మప్ప,జె సునీల్,రిషి శంకర్ గోపాల్ నాయక్ కిషన్ నాయక్ హీరాలాల్ సునీల్ భాస్కర్ నాయక్ సొమ్లు నాయక్,క్రాంతి నాయక్ శివ భక్తులు బంజారావాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మహా శివరాత్రి సందర్భంగా ఆలయంలో మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**ప్రజల మేలు,అభివృద్ధే లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం..**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి నియోజకవర్గంలోని శ్రీబుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా దేవత మూర్తులకు ఎమ్మెల్యే పట్టువస్త్రాలు సమర్పించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు కన్నాల గ్రామ పంచాయతీ సర్పంచ్ నాతరీ మల్లమ్మ,ఆలయ కమిటీ చైర్మన్ దూరం మహేష్ ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కర్నూరి రాంచందర్,పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య,మండల పార్టీ అధ్యక్షులు సింగటి సత్యనారాయణ,నియోజకవర్గ అధికార ప్రతినిధి బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ...ప్రజల సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని,దేవుని ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ప్రార్థించానని తెలిపారు.ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు.

## గ్రామ అభివృద్ధికి ప్రతివారం మార్నింగ్ వాక్ నిర్వహిస్తా

**మార్నింగ్ వాక్ తో వార్డులోని సమస్యల పరిష్కారానికి చర్యలు**
**సర్పంచ్ శ్వేత శివకుమార్**



**దామరగిద్ధ,ఫిబ్రవరి14(సూర్యరేఖ):** దామరగిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామంలోని ఒకటవ వార్డులో వాటిలోని సమస్యలను పరిష్కరించి వారిని అభివృద్ధి పథంలో అర్పించేందుకు గ్రామ సర్పంచ్,శ్వేత శివకుమార్ మార్నింగ్ నిర్వహించారు.వార్డులో ఇంటింటికి తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు.మండలంలో ఎవరు చేయని రీతిలో పద్ధతిలో మార్నింగ్ నిర్వహించి శభాష్ సర్పంచ్ అనిపించుకున్నారు.వార్డులో ప్రజలు వివిధ సమస్యలు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.డ్రైనేజీ సమస్య,ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం,అంగన్వాడీ వెల్డింగ్ నిర్మించాలని,కరెంటు స్తంభాల సమస్య వివిధ సమస్యలు ప్రజలు సర్పంచ్ శ్వేతా శివకుమార్ కు తెలియజేశారు. సమస్యలు ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. ఏదైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా పరిష్కారం చేస్తానని అన్నారు.గ్రామ పంచాయతీ సెక్రెటరీ జగదీష్, ఉపసర్పంచ్ లాలప్ప,వార్డు సభ్యులు రవి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్వ గోపాల్,కాలని వాసులు కోతి శ్రీను,వెంకటప్ప,బీంషప్ప,ఆశా వర్కర్స్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు..శివాలయాల్లో భక్తుల సందడి.

**సాయంత్రం ఉపవాసాల దీక్ష విరమణ....**






**రామాయంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు.తెల్లవారు జాము నుంచే పట్టణంలోని శివాలయాల వద్ద భక్తులు భారీగా తరలివచ్చి శివయ్య దర్శనం కోసం క్యూలైన్లలో నిలబడ్డారు.ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి.ఈ సందర్భంగా ఆలయాల్లో రుద్రాభిషేకాలు,మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,ప్రత్యేక పూజలు,భజనలు,జాగరణ కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తాయి. ఉపవాస దీక్షలు చేపట్టిన భక్తులు రోజు పొడవునా శివనామస్మరణలో పాల్గొన్నారు. సాయంత్రం దర్శనానంతరం భక్తులు ఉపవాస దీక్షలు విరమించి ప్రసాదాలు స్వీకరించారు.పట్టణంలోని శ్రీరాజరాజేశ్వర దేవాలయం(సీతయ్య గుడి,)నగేశ్వర స్వామి దేవాలయం,శాంతమ్మ గుడి, అయ్యప్పస్వామి దేవాలయం సహాపరిసర గ్రామాల శివాలయాలు విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించబడ్డాయి.ప్రత్యేక లైటింగ్, పుష్పాలంకరణలు భక్తులను ఆకట్టుకున్నాయి. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు.మొత్తం మీద రామాయంపేటలో మహాశివరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రశాంతంగా,ఘనంగా నిర్వహించబడ్డాయి.

## లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డికి లయన్ మెల్విన్ జోన్స్ ఫెలోషిప్



**రామయంపేట,ఫిబ్రవరి15(సూర్యరేఖ)** లయన్స్ అంతర్జాతీయ సంస్థ 1917సంవత్సరంలో అన్ని వర్గాల వారికి అవసరమున్న మేరకు సేవలందించాలని (వెస్ట్ సర్వ్)మేము సేవలందిస్తాం అని నినాదంతో స్థాపించి, ప్రారంభించి నేడు అంతర్జాతీయంగా 200 దేశాలలో వివిధ రంగాలలో ఆర్తులకు సేవలందిస్తున్న లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు లయన్ మెల్విన్ జోన్స్ పేరిట నెలకొల్పిన అత్యంత ప్రతిష్టాకరమైన మెల్విన్ జోన్స్ ఫెలోషిప్ ను లయన్స్ జిల్లా 320–డి గవర్నర్ లయన్ ఏ. అమర్నాథ్ రావు,లయన్ ఘట్టమనేని బాబురావు ఫాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్, జిల్లా 320–డి ముఖ్య నాయకుల సమక్షంలో శనివారం రాత్రి కొంపల్లి– కండ్లకోయలోని నిమ్మల కన్వెన్షన్ లో పిడిఎగ్,ఎంజేఫ్ పీఎంజేఫ్,ల సన్మాన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రామాయంపేట ఆధ్వర్యంలో గత మూడున్నర దశాబ్దాలుగా రక్త,అవయవ దానముల, వృద్ధులకు ఆరోగ్య శిబిరముల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణకు చెట్లను నాటే కార్యక్రమాలు, ప్రతిభావంతులైన యువతి యువకులకు చేయూతనిస్తూ వివిధ సేవ కార్యక్రమాలను నిర్వహిస్తు, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థకు సహకరించినందులకు క్లబ్ చార్టర్ సభ్యుడు లయన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డికి మెల్విన్ జోన్స్ ఫెలోషిప్ ను అందజేయడం జరిగింది. కాగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కంటి పరీక్ష, చికిత్స కేంద్రాలకు,ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు వరదలు,అగ్ని ప్రమాదాలు,కంటి ఆసుపత్రులకు,వృద్ధ ఆశ్రమాలు శిశు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి అంతర్జాతీయంగా తమ నిధుల ను కేటాయిస్తుంది.1990 క్లబ్ చార్టర్ సభ్యునిగా చేరి,వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ,రాజశేఖర్ రెడ్డి ఈ సంస్థకు వెయ్యి డాలర్ల నిధిని అందించి నందులకు లయన్స్ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ డాక్టర్ పట్టిహిల్,పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు లయన్ ఫ్రిబ్రషియో అలివేరా ఆదికారికంగా జారీచేసిన ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను లయన్స్ జిల్లా గవర్నర్ ఏ.అమర్నాథ్ రావు ప్రధానం చేయడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో లయన్స్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు,క్లబ్ మాజీ అధ్యక్షులు లయన్ టి.శేషాచారి,లయన్ దేమే యాదగిరి,లతో పాటు జిల్లాలోని వివిధ క్లబ్బుల ముఖ్య లయన్స్ నాయకులు పాల్గొని రాజశేఖర్ రెడ్డిని అభినందించారు.

## పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్.. 593 కిమీ రేంజ్!

టాటా మోటార్స్ ఫిబ్రవరి 20న.. భారతదేశంలో పంచ్ ఫేస్‌లిఫ్టెడ్ ఎలక్ట్రిక్ కారును పరిచయం చేయనుంది. అయితే ఈ కారు లాంచ్ కావడానికి ముందే.. టెస్టింగ్ సమయంలో కనిపించింది. ఇది ఎంత రేంజ్ ఇస్తుందనే విషయం కూడా లీక్ అయింది. ఈ కథనంలో ఆ వివరాలు చూసేద్దాం. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్టెడ్ మోడల్ ఒక ఫుల్ ఛార్జ్‌పై 593.6కిమీ దూరం ప్రయాణిస్తుందని సమాచారం. దీన్నిబట్టి చూస్తే.. కారు చిన్నదే అయినా.. మంచి పర్ఫామెన్స్ ఇస్తుందని తెలుస్తోంది. దీని ధరలను కంపెనీ లాంచ్ సమయంలో వెల్లడించనుంది. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్టెడ్ మోడల్ 25 కిలోవాట్, 35 కిలోవాట్ అనే రెండు బ్యాటరీ ప్యాక్‌లను పొందుతుంది. చిన్న బ్యాటరీ 82 హార్స్ పవర్, 114 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తే.. పెద్ద బ్యాటరీ 122 హార్స్ పవర్, 190 ఎన్ఎమ్ టార్క్ అందిస్తుంది. ఇది 45 కిలోవాట్ బ్యాటరీ ఎంపికలో కూడా లభించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై అధికారిక సమాచారం అందుబాటులో లేదు. టాటా పంచ్ ఈవీ ఫేస్‌లిఫ్ట్.. బంపర్ క్లీనర్ లేఅవుట్‌తో రీడిజైన్ చేయబడి ఉండటం చూడవచ్చు. వై షేప్ ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లైట్లు ఉన్నాయి. ఛార్జింగ్ స్లాట్ అదే విధంగా ఉంటుంది. ఎయిర్ డ్యామ్ & స్కిడ్ ప్లేట్ కూడా కొంత అప్డేట్ అయ్యాయి. వెనుక వైపు.. ఫుల్ ఎల్ఈడీ లైట్ బార్ కనిపిస్తుంది.

# హిందువుల మంచితనం చేతగాని తనం అనుకోవద్దు





**చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటులో ఉద్రిక్తత.. మామిడిపల్లిలో విగ్రహం ఏర్పాటును అడ్డుకున్న అధికారులు..**
**ధర్నా చేపట్టిన హిందూ సోదరులు..**
**అనుమతి తీసుకోవాలన్న పోలీసులు..**

**జల్ పల్లి,ఫిబ్రవరి 15(సూర్యరేఖ)** హిందూ ధర్మాన్ని,సంస్కృతిని,దేవాలయాలను రక్షించిన అపరధర్మ పరిరక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని మామిడిపల్లి శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ సభ్యులు అన్నారు.అలాంటి వీరుడి విగ్రహాన్ని మామిడిపల్లిల్లో హిందువులమంతా కలిసి ఏర్పాటు చేసుకుంటుంటే అధికారులు అడ్డుకొని,హిందూ సమాజాన్ని అవమానపరిచారన్నారు.హిందువుల మంచితనం చేతకానితనం అనుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.శ్రీపంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ ఆధ్వర్యంలో మామిడిపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజు విగ్రహ ఏర్పాటుకు ఫిబ్రవరి 6న శుక్రవారం భూమి పూజ నిర్వహించారు.విగ్రహం ఏర్పాట్లకు దిమ్మె ఏర్పాట్లు చేయగ,ఆదివారం ఉదయం జిహెచ్ఎంసి జల్ పల్లి కార్యాలయ సిబ్బంది,పహాడిషరీఫ్ పోలీసులు దిమ్మె తొలగించడానికి యత్నించగా, మామిడిపల్లి శ్రీపంచముఖి హనుమాన్ వ్యాయామశాల సభ్యులు అడ్డుకున్నారు.దీనితో పోలీసులు భారీగా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ వార్తసోషల్ మీడియాలో వైరల్ కావడంతో మామిడిపల్లికి చెందిన యువకులు,పార్టీలకు అతీతంగా నాయకులు యువకులు పహాడిషరీఫ్, జల్ పల్లి,శ్రీరామకాలనీల నుంచి వచ్చిన యువ కులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా హనుమాన్ వ్యాయామశాల సభ్యులు మాట్లాడుతూ. హిందూ ధర్మం కోసం పోరాడిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని హిందువులు ఉన్న మామిడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం తప్ప అని అధికారులను ప్రశ్నించారు.98శాతం హిందువులమే ఉన్నారని, ఇక్కడ పార్టీలకు అతీతంగా ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేస్తుంటే జిహెచ్ఎంసి అధికారులు పోలీసులు అడ్డుకోవడం విడ్డురమన్నారు.గతంలో మామిడిపల్లిలో రెండు దేవాలయాల విగ్రహాలు ద్వంసం చేసిన నిందితులను ఇప్పటి వరకు పోలీస్ అధికారులు అరెస్ట్ చేయలేదని,అయినా మేము పోలీసులకు సహకరించామని తెలిపారు. ప్రభుత్వం, అధికారులు హిందువులపైనే కక్ష కట్టారని,ఇతర మతాల వారిపై ఇలాంటి ఆంక్షలు ఎందుకు పెట్టారని మండిపడ్డారు. అనంతరం పోలీస్ అధికారులు, అనుమతి తీసుకోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటు చేసుకో వచ్చని హామీ ఇవ్వడం తో నిరసన విరమించారు.

**ప్రభుత్వ అనుమతి తీసుకోని ఏర్పాటు చేసుకోవచ్చు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్**

మామిడిపల్లిలో ఛత్రపతి శివాజి విగ్రహం అనుమతి లేకుండ నిర్మిస్తుండటంతో పోలీసులు నిర్వాహకులకు అనుమతి తీసుకోని నిర్మించాలని కోరగా వారు నిరసన తెలిపారని వారితో చర్చించి అనుమతి తీసుకోని నిర్మించుకోవాలని సూచించారు.ముందు జాగ్రత్తగా బందోబస్త్ ఏర్పాట్లు చేశామని శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# పంతం నెగ్గించుకున్న సీపీఐ తలొగ్గిన కాంగ్రెస్




కొత్తగూడెం కార్పొరేషన్‌కు సంబంధించి ఎట్టకేలకు సీపీఐ పంతం నెగ్గించుకుంది. మేయర్ పదవి తనకే ఇవ్వాలన్న సీపీఐ డిమాండ్‌కు కాంగ్రెస్ తలొగ్గింది. సీపీఐకి బీఆర్ఎస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇవ్వడాన్ని ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా కాంగ్రెస్‌ను సీపీఐ దారిలోకి తెచ్చుకుంది. దీంతో సీపీఐ రాష్ట్ర నాయకుడు పల్లా వెంకటరెడ్డి కాంగ్రెస్ నేతలు, సీఎంతో జరిపిన చర్చలు శనివారం రాత్రి కొలిక్కి వచ్చాయి. మేయర్ పీఠాన్ని సీపీఐ పార్టీకి ఇవ్వడానికి అంగీకరించిన కాంగ్రెస్.. ఒక మెలిక పెట్టింది. మొదటి రెండున్నర సంవత్సరాలు సీపీఐకి, తర్వాత రెండున్నర సంవత్సరాలు కాంగ్రెస్‌కు మేయర్ పదవి ఇవ్వడానికి సీపీఐ అంగీకరించింది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది. సీపీఐ నేత పల్లా వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వ్యవహారంపై చర్చలు జరిపారు. సీపీఐకి 22 స్థానాలు, కాంగ్రెస్‌కు 22 స్థానాలు రావడంతో మేయర్ పదవిని కైవసం చేసుకోవడానికి అవసరమైన 31 స్థానాల మ్యాజిక్ ఫిగర్‌ను ఇరు పార్టీలు చేరుకోలేకపోయాయి. దీంతో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు హంగ్ ఏర్పడింది. సీపీఐకి బీఆర్ఎస్ బేషరతు మద్దతు ప్రకటించడంతో అప్రమత్తమైన కాంగ్రెస్.. సీపీఐని మచ్చిక చేసుకొని మిత్రపక్షాన్ని కాపాడుకునేందుకు మేయర్ పదవిని ఇచ్చేందుకు అంగీకరించింది. అలాగే, డిప్యూటీ మేయర్ పదవిని కూడా మొదటి రెండున్నరేళ్లు కాంగ్రెస్, తదుపరి రెండున్నరేళ్లు సీపీఐ తీసుకునేలా అంగీకారం కుదిరింది. అయితే, ఈ విషయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తన పంతం నెగ్గించుకున్నారు.

ఇక ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో మున్సిపల్ చైర్మన్ పదవుల కోసం కాంగ్రెస్‌లో పోరు ప్రారంభమైంది. పాత, కొత్త కాంగ్రెస్ నేతలు ఈ పదవుల కోసం పట్టుబట్టడంతో పలు మున్సిపాలిటీల్లో చైర్మన్ అభ్యర్థులు ఇంకా ఖరారు కాని పరిస్థితి నెలకొంది. సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కావడంతో అక్కడ చైర్‌పర్సన్ పదవి కోసం తీవ్ర పోటీ నెలకొంది. పదవి ఆశిస్తున్న ముగ్గురు మహిళలు తమ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. జనరల్ మహిళకు అవకాశం వచ్చినందున తమ సామాజిక వర్గాలకు ఈ చైర్మన్ పదవి ఇవ్వాలని పలువురు కాంగ్రెస్ నేతలు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసి విన్నవించడంతో రాజకీయం రసవత్తరంగా మారింది. ముగ్గురు మహిళా నేతలు చైర్‌పర్సన్ పదవికి తమ ప్రత్యేక అర్హతలు, సామాజిక వర్గాల అండదండలు వంటి వాటిని ప్రస్తావిస్తూ తీవ్రస్థాయిలో ప్రయత్నిస్తుండడం విశేషం. ఈ మున్సిపాలిటీ నుంచి కాంగ్రెస్ తరఫున ఎన్నికైన తోట సుజలారాణి, బొంతు సుమలత, రెహమున్నీసా బేగం మధ్య తీవ్రస్థాయిలో పోటీ నెలకొంది. జిల్లాలోని ఇద్దరు మంత్రులు ఒక్కొక్క పేరు చెప్పే అవకాశం ఉంది. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి మదిలో మరో అభ్యర్థి పేరు ఉందన్న ప్రచారం ఆసక్తి కలిగిస్తోంది. వీరందరినీ పార్టీ ఎలా సమన్వయ పరుస్తుందోనన్న అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

**చైర్మన్ల ఎన్నిక..**

ఈ నెల 16న మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్ల పదవులకు ఎన్నిక ఉండడంతో ఈ నెల 15లోపు చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల ఎంపికను పార్టీ పూర్తి చేస్తుందన్న అభిప్రాయం ఆశావహుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటికే పలు మున్సిపాలిటీల్లో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థులతో ప్రత్యేక క్యాంపులను ఆ పార్టీ నిర్వహిస్తోంది. క్యాంపులకు హాజరైన ఆశావహులు సైతం పార్టీ ముఖ్య నేతల ఆశీస్సుల కోసం చివరి నిమిషం వరకు ప్రయత్నిస్తుండడం విశేషం. ఇక ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వు కావడంతో ఈ మున్సిపాలిటీలోనూ భారీ పోటీ నెలకొంది. నలుగురు మహిళలు చైర్‌పర్సన్ అభ్యర్థులుగా ప్రచారం కావడంతో ఈ పదవి ఎవరిని వరిస్తుందన్న అంశం ఉత్కంఠ రేపుతోంది.


పాత, కొత్త కాంగ్రెస్ నేతల మధ్య ఈ పదవి దోబూచులాడే పరిస్థితి ఉందని, కచ్చితంగా పాత కాంగ్రెస్ వారికే ఇవ్వాలంటూ పట్టుబడుతున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే, చైర్‌పర్సన్‌గా తనకే అవకాశమిస్తామంటేనే పోటీ చేశామంటూ మరో మహిళా అభ్యర్థికి చెందిన నేతలు పట్టుబడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ మున్సిపాలిటీలో పార్టీ విధేయులకు, విద్యావంతులకు మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇక, కల్లూరు మున్సిపాలిటీ ఎస్టీ జనరల్‌కు రిజర్వు కావడంతో ఈ మున్సిపాలిటీ నుంచి ముగ్గురు అభ్యర్థులు చైర్మన్ పదవికి కాంగ్రెస్ నుంచి అర్హత సాధించారు. అయితే, వీరిలో పార్టీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందన్న అంశం ఆసక్తి కలిగిస్తోంది. ఎస్టీ జనరల్ స్థానమైన కల్లూరు మున్సిపల్ చైర్మన్ పదవివి మహిళకు ఇవ్వాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇద్దరు మహిళలు గెలవడంతో ఇద్దరూ పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎస్టీ జనరల్‌కు అవకాశమిస్తే మోహన్‌నాయక్‌కు అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. వైరా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కాగా కాంగ్రెస్ నుంచి విజయం సాధించిన కాపా చంద్రకళ పేరును పార్టీ దాదాపుగా ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ పదవి ఆశించి పోటీ చేసి విజయం సాధించిన కీలక నేత తీవ్రస్థాయిలో ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ఇక, జనరల్ మహిళకు రిజర్వు అయిన మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి ఉప ముఖ్యమంత్రి భట్టికి అత్యంత సన్నిహితుడైన వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సతీమణి లక్ష్మీ తులసి పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి ఆశిస్తున్న వారిలో శేషమ్మ, అనిత, కృష్ణకుమారి, సునీత ఉన్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా జూపల్లి శశికళ పేరు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ఇల్లెందులో బీసీలకు కేటాయించిన మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి కాంగ్రెస్ నుంచి గెలిచిన ముగ్గురు మహిళలు పోటీపడుతున్నారు. ఈ పదవి ఆశిస్తున్న ఒక మహిళా విజేత ఇప్పటికే కాంగ్రెస్ విజేతలతో క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. క్యాంపులో ఉన్న ఒకరిద్దరు మహిళా విజేతలు సైతం పదవి కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

## ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన ఆదిలాబాద్ జడ్జి



**జూలూరుపాడు :** మహాశివరాత్రి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గ్రామంలో ప్రసిద్ధ స్వయంభూ క్షేత్రమైన శ్రీ ఉమా సోమలింగేశ్వర స్వామి వారిని ఆదిలాబాద్ జిల్లా జడ్జి కాళ్లూరు ప్రభాకర్ రావు కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో వి.ఎల్. వెంకట్రావు, ప్రధాన పౌరోహితులు తెలికిచర్ల మధు కుమార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భగుడిలో జడ్జి ప్రభాకర్ రావు ప్రత్యేక అభిషేకాలు, గోత్రనామార్చనలు తదితర విశేష పూజలు నిర్వహించారు. మండలంలోని శైవ క్షేత్రాలు, ఇతర దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కాకర్ల గ్రామం సమీపాన పాలగుట్టపై స్వయంభూగా వెలసిన రుక్మిణీ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానంలో శివరాత్రి వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు.

## ఎక్స్‌అఫీషియో కోసం అక్రమంగా ఓటు నమోదు చేయించుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ.. ఆధారాలు బయటపెట్టిన కోనేరు కోనప్ప




కాగజ్‌నగర్ మున్సిపల్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు తెరలేపింది. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో తనకు ఓటు లేకున్నా ఎక్స్‌అఫిషియో కోసం కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండే విఠల్ అక్రమంగా తప్పుడు ఓటు నమోదు చేయించుకున్నారు. దీనికి సంబంధించి ఆధారాలను సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బయటపెట్టారు. ఈ 16న జరిగే ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి కాగజ్‌నగర్ మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయనున్నాడని.. దానిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని కోనేరు కోనప్ప ఆరోపించారు. ఎక్స్‌అఫీషియో ఓటు వేసేందుకు ఎమ్మెల్సీ దండే విఠల్ చేత తప్పుడు మార్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు నమోదు చేయించిందని తెలిపారు. దండే విఠల్‌కు ఎక్స్‌అఫీషియో ఓటు వేసేందుకు అర్హత లేదని పేర్కొన్నారు. దీనిపై తక్షణమే దర్యాప్తు జరిపి, విఠల్ ఓటును తొలగించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులకు కోనేరు కోనప్ప ఫిర్యాదు చేశారు. విఠల్‌ను ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా కొనసాగించకూడదని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు మొండిచేయి..

**ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పరాజయం**
**పదకొండు స్థానాలకే పరిమితం**
**టికెట్ల పంపిణీలో వర్గపోరు**




**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డుల్లో పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీ కేవలం పదకొండు స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. పలు వార్డుల్లో హస్తం పార్టీ మూడో స్థానానికి పరిమితమైంది. టికెట్ల పంపిణీ నుంచి ఆ పార్టీలో వర్గ విభేదాలు బహిర్గతమయ్యా. గతంలో ఇతర పార్టీల నుంచి హస్తం పార్టీలో చేరిన సిట్టింగ్ కౌన్సిలర్లు తమకు టికెట్ వస్తుందని ఆశతో ఉండగా.. గ్రూపు రాజకీయాలతో ఆశావహులకు టికెట్లు దక్కలేదు. దీంతో పలు వార్డుల్లో వారి రెబల్స్‌గా పోటీ చేశారు. ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో టికెట్లను ఫైనల్ చేయగా, కొందరు నాయకులు ఆయనను పక్కదారి పట్టించి తమ వారికి టికెట్లు ఇప్పించారనే చర్చ జరిగింది. టికెట్‌లు ఆశించిన రాని వారు నాయకులపై తీవ్ర ఆరోపణలు చేశారు. డబ్బులకు టికెట్లు అమ్ముకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో విస్తృతంగా ప్రచా రం నిర్వహించిన ప్రజలు తిరస్కరించారు.

**నిరాశలో నాయకులు**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో తక్కువ సీట్లు దక్కడంతో పార్టీ నాయకులు తీవ్ర నిరాశకు గురయ్యారు. చైర్మ న్ సీటుపై కన్నేసిన కాంగ్రెస్ నాయకులు ఫలితాలకు ముం దుగానే తమ అభ్యర్థులతో వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలించారు. తీరా 11 సీట్లు రావడంతో ఏమి చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. పలు వార్డుల్లో సిట్టింగ్ కౌన్సిలర్లుకౌన్సిలర్లు ఓడిపోయారు. దీంతో క్యాడర్‌లో తీవ్ర ని రుత్సాహం నెలకొన్నది. తాము విజయం పక్కగా గెలుస్తా మనుకున్న వార్డుల్లో ప్రజలు ఆదరించక పోవడంతో నాయకులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదు.

## మహాశివరాత్రికి నిరంతర విద్యుత్ సరఫరా.. పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ వీ గంగాధర్



ౡావసఋఝజ్ఞుఖశ్రీశ్రీఎ । పెద్దపల్లి, ఫిబ్రవరి15: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని శివాలయాలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఎస్ఈ వీ గంగాధర్ తెలిపారు. జిల్లాలోని పలు శివాలయాలకు అందుతున్న విద్యుత్ సరఫరాను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భక్తులు విద్యుత్ ఇబ్బంద పడకూడదని, అంతరాయం లేకుండా విద్యుత సరఫరా చేసేందుకు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. ముందస్తుగా లోడ్ అంచనాకు అనుగుణంగా ట్రాన్స్‌పార్మర్ల సామర్థ్యం పెంచామని, విద్యుత్ తీగలకు చెట్ల కొమ్మలు తగలకుండా కొమ్మలను కట్ చేశామని, లైన్లు తగలకుండా స్పేసర్స్ పెట్టామన్నారు. 24 గంటలు పర్యవేక్షణ చేసేలా అదనపు సిబ్బందిని నియమించామని తెలిపారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,